
PSM02A226

# మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి కీర్తిచంద్రిక



C I




శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి తల్లిదండ్రులు

**వెంకమాంబ, సుదర్శనార్యులు**

నిత్యాన్నదాతలు, అతిథిసేవాపరాయణులు

PSMOJA226

# మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి గారు



మోపర్రు

**2011**

ముద్రణ - 2011
కాపీలు - **1000**

ప్రతులకు:
**శ్రీ రామినేని శివరామయ్య చౌదరి**
శివలీలా మోడల్ ప్యాలెస్
3/2 అశోక్‌నగర్, గుంటూరు
ఫోన్: 0863-2351822

**డా॥ జాలాది బాబూ రాజేంద్రప్రసాద్**
సత్యతేజ అపార్ట్‌మెంట్, 301
పట్టాభిపురం, గుంటూరు.
సెల్: 9676013597

ముద్రణ:

**శ్రీ త్రిముఖ దుర్గా ప్రింటర్స్ ప్రై॥ లి॥**
ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరంట్ల, గుంటూరు-34
ఫోన్: 0863-2255111

ఓం గణపతయే నమః  ఓం శ్రీ వేంకటేశాయ నమః

**గాయత్రీ మహా మంత్రము**




ఓమ్భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యమ్ ।
భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్ ॥

---

# ఆవిష్కరణ

మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి గారి జయంతి సందర్భంగా

**కీర్తిచంద్రిక** పుస్తకావిష్కరణ ది.15-11-2011



**: ఆవిష్కర్త :**

**శ్రీ కల్లూరి వెంకట్రామయ్య గారు** (దేవుడు)

మోపర్రు గ్రామ మునసబు

**: వేదిక :**

**మాన్యశ్రీ నార్ల వెంకటేశ్వరరావు మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంగణము**

(శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయము ప్రక్కన)

5వ లైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

# నివేదన

మా గ్రామం గుంటూరు జిల్లా తెనాలి తాలూకా మోపర్రు. మా గ్రామవాసియైన చిరస్మరణీయులు మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి గారి విగ్రహము గుంటూరులో ప్రతిష్ఠింప మాకు సంకల్పము రాగా, మా గ్రామస్థులు గుంటూరులోని పెద్దలను కలుపుకొని శ్రీ కల్లూరి చంద్రమౌళి గారి స్మారక కమిటీని ఏర్పాటు చేసుకొని, శ్రీ చంద్రమౌళి గారి విగ్రహప్రతిష్ఠకు గాను విరాళములను సేకరించాము.

మా స్మారక కమిటీ వారము మరియు గుంటూరులోని పెద్దలను కలుపుకొని గౌరవనీయులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గారు, మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు గారు, గుంటూరు పార్లమెంటు సభ్యులు మాన్యశ్రీ రాయపాటి సాంబశివరావు గారు, శ్రీ సింగం బసవపున్నయ్యగారు యం.యల్.సి., శ్రీ కె.యస్.లక్ష్మణరావు యం.యల్.సి.గార్లకు ఈ విషయమును నివేదించగా వారు మున్సిపల్ కార్పోరేషన్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టరుగారి నుండి శ్రీ చంద్రమౌళి గారి విగ్రహప్రతిష్ఠకు అనుమతి ఇప్పించినారు. ఆ అనుమతి ప్రకారము గుంటూరు నందలి చంద్రమౌళినగర్, 1వ లైను, బి.యస్.యన్.యల్.కి ఎదురుగా దిమ్మెపై సర్వాంగసుందరముగా తయారు చేయించిన శ్రీ చంద్రమౌళిగారి విగ్రహమును స్థాపన చేసి శ్రీ చంద్రమౌళి గారి జన్మదినమైన ది.15-11-2011న విగ్రహావిష్కరణ చేయుటకు నిర్ణయించుకొన్నాము. గుంటూరు పట్టణములోని పెద్దలందరూ విగ్రహ ప్రతిష్ఠ శుభదినమునకు శ్రీ చంద్రమౌళిగారి జీవిత సంగ్రహమును పుస్తకరూపమున తీసుకొనివచ్చి, ఆవిష్కరింపవలసినదిగా సూచన గావించినారు. పెద్దల సూచనను అనుసరించి శ్రీ రామినేని శివరామయ్య చౌదరి గారి ఆధ్వర్యమున శ్రీ చంద్రమౌళి గారి కీర్తి చంద్రికను తయారుచేయుటకు నేను కన్వీనర్‌గా మరియు 8 మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి నిర్ణయము తీసుకొని గ్రంథముద్రణ కార్యము నిర్వహించబడినది.

పై విషయములలో మాతో సహకరించిన పెద్దలకును శ్రేయోభిలాషులకును కమిటీ వారికిని ఈ కీర్తి చంద్రికను సకాలములో ముద్రించి అందించిన శ్రీ త్రిముఖ దుర్గా ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గోరంట్ల, గుంటూరు వారికి ధన్యవాదములు తెలుపుకొనుచున్నాము.

ఇట్లు
భవదీయుడు
డా॥ జాలాది బాబూ రాజేంద్రప్రసాద్
మోపర్రు


గుంటూరు
15-11-2011

శ్రీ రామినేని శివరామయ్య చౌదరి గారి ఆధ్వర్యమున ఏర్పడిన

# శ్రీ కల్లూరి చంద్రమౌళి గారి కీర్తిచంద్రిక కమిటీ



శ్రీ రామినేని శివరామయ్య చౌదరి
అడ్వైజర్



డా॥ జాలాది బాబూరాజేంద్రప్రసాద్
కన్వీనర్

## కమిటీ సభ్యులు



డా॥ మిక్కిలినేని
రామకోటేశ్వరరావు



హాజీ షేక్ లాల్
వజీర్



శ్రీ కొల్లూరి
నాగేంద్రము



శ్రీ అంబటిపూడి
రామశాస్త్రి



శ్రీ పతకమూరి
నాగేశ్వరరావు



శ్రీ గుంటుపల్లి
శ్రీహరిరావు



శ్రీ వుయ్యూరు
నాగేశ్వరరావు



శ్రీ కె.దేవదానం

**PROCEEDINGS OF THE COLLECTOR & DIST.MAGISTRATE :: GUNTUR**
**PRESENT : SRI B.RAMANJANEYULU, I.A.S.**

RC No. 41/2010H7

Dated: 28-2-2011

Sub: Statues-Guntur Dist.-Guntur Town & Mandal-Permission accorded to the Convenor, Kalluri Chandramouli Smaraka Committee, Guntur for erection of the statue of the veteral freedom-fighter (late) Sri Kalluri Chandramouli on the existing road divider opp.BSNL office, Ring Road,Chandramoulinagar, Guntur - Orders issued.

Read 1) Representation of Kalluri Chandramouli Smaraka Committee, Guntur dt.2-1-2010 enclosed with letter of Sri Rayapati Sambasivarao, Hon'ble MP, Guntur P/C, dt. 2-1-2010

2) This Office RC No.41/2010H7, dt.18-1-2011 dt.18-1-2010.

3) RC No.116/2010B, dt 29-10-2010 of the RDO, Guntur.

4) Sketch plan, dt 6-7-2010 approved by the City Planner, GMC

***

**O R D E R:**

On perusal and in consideration of the facts reported in the references read above, permission is hereby accorded to the Convenor, Kalluri Chandramouli Smaraka Committee, Guntur for erection of the statue of the veteran freedom-fighter (late) Sri Kalluri Chnadramouli at the end of the existing divider leading to the East side of the Ring Road, Opposite to BSNL office on the Northern side of the existing divider, Chandramoulinagar, Guntur by forming a pedestal within the verge of the divider (with 5'0" dia.), subject to the condition that there should no other construction like laddder, steps, stage, etc. and quite in according to the sketch plan prepared and approved by the City Planner, GMC, Guntur dt.6-7-2010 in the reference 4th read.

The above Statue Committee is informed that any deviation of the above conditions shall attract suitable action against the concerned and the guidelines of G.O.M.S.No.55, T.R&B(R1) Dept. dt.8-4-2003 should be followed before and after erection of the statue at thre proposed place. It is also informed that suitable necessary action against the statue shall be taken at any time if any public inconvenience is noticed due to erection of the statue and also in accordance with the rules and guidelines framed by the Government from time to time.


28/2/11

Sd./- B.Ramanjaneyulu
COLLECTOR & DIST. MAGISTRATE
GUNTUR

//t.c.f.b.o.//

**ADMINISTRATIVE OFFICER**

To
The Convenor, Kalluri Chandramouli Smaraka Committee, Guntur
Copy to the Superintendent of Police, Guntur Urban, Guntur
Copy to the Commissioner, Guntur Municipal Corporation, Guntur
Copy to the Revenue Divisional Officer, Guntur
Copy to the Executive Engineer, R&B, Guntur
Copy to the Divisional Engineer, AP Transco, Guntur



# బ్రహ్మశ్రీ కల్లూరి చంద్రమౌళి కీర్తికౌముది

ప్రణేత - విద్వాన్ సుఖవాసి మల్లికార్జున రాయశాస్త్రి

వ్యాసాశ్రమకాళిదాసు 0863-2245983

సీ. 1) ప్రభవించినావు మోపఱ్ఱు గ్రామమునందు
మహిత కల్లూరి వంశమ్ములోన,
వెలసినావు జగాన వెంకమాంబాసుద
ర్శన సుధీంద్రుల సునందనమణి వయి,
జయమందినావు నీ జన్మభూమాత నీ
జన్మదాతలు మెచ్చు చర్యల మని,
అతి సమ్మతుడవైతి వఖిల భారత జాతి
పితకు నానంద మౌ కృతులఁ జేసి
వాసి కెక్కె నీ వల్ల మోపఱ్ఱు పేరు
భరతఖండావనీ చిత్ర పటములోన,
ప్రాజ్ఞనుతు లందె మన యాంధ్ర రత్న గర్భ
జగతి నిను గాంచి, కల్లూరి చంద్రమౌళి !

సీ. 2) అభ్యసించితివి వేదాంతి రామాచార్య
సన్నిధి నాంధ్రవాక్ సంస్కృతములు,
శ్రద్ధ నధ్యయనించి తిద్ధ విద్యలను కోల్
కత పట్టణాన నింగ్లాండులోన,
పొందినావు జయాప్తి బుల్లెమాం బనుపత్ని
ప్రాప్తించుటన్ ద్వితీయాశ్రమాన,
సంతృప్తి గనినావు శాంత దాంత నితాంత
ధర్మ నీతీద్ధ సంతాన వృద్ధి,

జనని జన్మ భూమి స్వర్గమ్ము కంటెన్ గ
రీయసు లని రాము రీతిఁదలచి
సలిపి గాంధి శేవ జననావనీ సేవ
క్షమ సుకీర్తి వైతి చంద్రమౌళి !


సీ. 3) "హరిజనుల్ గిరిజనుల్ గురుజనుల్ మదినేక
మతులై స్వజన్మ భూమాతృసేవ
నిజధర్మమని, దాని ఋజు నీతులై ఆచ
రించి స్వాతంత్ర్యమ్ము గాంచవలయు,
ఘనపారతంత్ర్య శృంఖలల నుండి విముక్తి
నందింపవలె భారతావని" నని
'హరి' 'గిరి' 'గురు' పూర్వులైన యిజ్జనులెల్ల
మనభారతావనీ జనులు గాన
ఆత్మ వీరందఱు సమాను లగు టెఱింగి
సతమిదంసేవ మనజాతి పిత విధాన
మనుచు, నసమానమవు కీర్తి గని జగాన
సఫల జని వైతి కల్లూరి చంద్రమౌళి !

సీ. 4) కృషి విద్య నల ఎబర్డీన్ విశ్వవిద్యాల
యాధీతివై కళ నందినావు,
అలశివానందాదులగుయోగుల భజించి,
అధ్యాత్మ విద్యాప్తి నలరినావు,
భోగాలను త్యజించి, రోగాలను హరించు
యోగా లనుష్ఠింప నోపినావు,
బుద్ధ గాంధి మహాత్మబుధబోధితాహింస
పరమ ధర్మ పథాన బరఁగినావు,
పరదాస్య శృంఖలా బద్ధ భారతలోక
దైన్య మంతము సేయఁ దలచినావు,

స్వాతంత్ర్య మది మాదుజన్మ హక్కంచు ఘో
షించుధీరుల సంఖ్య పెంచినావు,
స్వాతంత్ర్య సమరాన జయమొంద లోకమా
న్య మహాత్మ మార్గాల నడచినావు
ఇంధాన గుణరత్న సింధుమోహనదాస
కర్మచంద్రుని తన్వుఁ గలిగినావు,
"ఇండియన్ నేషనల్ కాంగ్రెసిలను నిలుప
గలుగు చారుచర్య జరింప గలిగినాడు
చంద్రమౌళి" నా గాంధి ప్రశంస నంది
సంజయుడవైతి కల్లూరి చంద్రమౌళి !!

సీ. 5) వార్ధాపురాన సేవాగ్రామమున గాంధి
ఆశ్రమంబున వాస మాచరించి,
భారత స్వాతంత్ర్య ఫలసిద్ధి సంగ్రామ
యోధచర్యలయందు బోధమొంది,
సాధు నెహ్రూసుభాశ్చంద్రోక్తమైన సం
పూర్ణ స్వరాజ్యాప్తి పోరులందు
దీక్ష గైకొని, కార్యదక్షత్వమున మించి,
నిఖిల భారత జనానీకములకు
స్వాతంత్ర్య సంప్రాప్తి సాధనాల నహింస
పరమమౌనని బోధపటిచినావు,
ఆత్మార్థము త్యజించి అఖిల భారత శాంతి
సౌఖ్యజీవనముకై క్షమ శ్రమించి,
భారత స్వాతంత్ర్య ఫలసిద్ధి కారణ
జన్మార్యమణివై యెసంగినావు,
శివ కేశవుల కాత్మ నవిభేద మనిచాటి,
ధాత్రిం దదాలయోద్ధరుఁ డవైతి

వనఘాత్మ మన విశాలాంధ్రావనిహితాల
నలఘుమంత్రి పదాల మెలగినావు,
ధర్మంబు విడకేపదవి నున్న, దీనోద్ధ
రణ చారుచర్యం బరంగినావు,
అనవద్య మేధ్య నధ్యాత్మవిద్యను హృద్య
వృత్తి విజ్ఞానమ్ము వృద్ధి సేయు
గ్రంథమ్ములు రచించి, ప్రజల ధర్మము నీతి
పెంచు సందేశ మందించినావు,
త్యాగమునకు నంచిత కర్మయోగమునకు
జెలగె నాదర్శమై నీదు జీవనమ్ము;
మఱవ లేము నీ సేవల మంచి మేము
సత్త్వ గుణశాలి! కల్లూరి చంద్రమౌళి!!



మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి గారు



# ఆత్మీయబంధువు చంద్రమౌళి

- కొడాలి కమలాంబ, మోపర్రు,
స్వాతంత్ర్యసమరయోధురాలు

నేను గ్రామీణ మహిళను. వ్యవసాయ కుటుంబంలో పుట్టాను, మోపర్రు మా స్వగ్రామం, "ఆడపిల్లలకు చదువెందుకు?" అనే కాలంలో ప్రతికూల వాతావరణంలో నాలుగవ తరగతివరకు చదివాను. మా అమ్మ ప్రభావంతో, ఆనాటి నాయకుల స్ఫూర్తితో, బాల్యం నుండే స్వతంత్ర భావాలు అలవరుచుకున్నాను. నా 14వ యేటనే గాంధీజీ ప్రభావంతో ఖాదీ ప్రచారోద్యమంలో భాగస్వామినయ్యాను. అనంతరం వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నాను. జైలుశిక్ష అనుభవించాను.

ఓ మామూలు మహిళనైన నేను దేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొనడానికి ప్రోత్సహించి, నాకు అండగా నిలచినవారు చంద్రమౌళి అన్నయ్య గారు. అన్ని విధాల సహకరించిన వారు గుత్తి కొండ రామబ్రహ్మం గారు స్వాతంత్రోద్యమ కాలంలో మోపర్రు వివిధ ఉద్యమాలకు కేంద్రంగా వుండేది. అగ్రశ్రేణి దేశభక్తులైన కల్లూరి చంద్రమౌళిగారు, పరోపకారి గుత్తికొండ రామబ్రహ్మం గార్ల దిశానిర్దేశంతో నాలాంటి ఎందరో మహిళలు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు.

చంద్రమౌళిగారు సౌజన్య, సంస్కారాలు మూర్తీభవించిన పరిపూర్ణ మానవతావాది. నిష్కళంక దేశభక్తులు. ఆధ్యాత్మిక, ధార్మిక జ్ఞానసంపన్నులు తెలుగుతనం మూర్తీభవించిన ఆయన వేషధారణ, ఆత్మీయతకు మారుపేరయిన అభిభాషణ, ప్రసన్నమైన ముఖవర్చస్సు, నీతి, నిజాయితీ, అంకితభావం వంటి గుణాలు రాజకీయాల్లో వారిని విలక్షణ వ్యక్తిగా నిలిపాయి. దేశ స్వాతంత్రోద్యమంలో "మోపర్రు" గ్రామానికి ప్రత్యేకమైన గుర్తింపు రావటానికి చంద్రమౌళి గారే కారణం. నిరాడంబరమైన వారి

జీవనవిధానాన్ని నాటి దేశనాయకులే కాదు, సాధారణ ప్రజలుకూడ అభిమానించేవారు.

చంద్రమౌళి అన్నయ్యగారు నాకు దగ్గర బంధువే కాదు, అత్మీయబంధువు కూడ, మావారు కొడాలి కుటుంబరావు గారి మేనమామ, చంద్రమౌళి గారు అన్నదముల బిడ్డలు, నేను నడింపల్లి నుండి 14వ యేట మోపర్రు వచ్చాను. ఒకరోజు రామబ్రహ్మం అన్నయ్యగారి ఇంటినుండి వస్తుండగా ఒక ఇంటిముందు జనం గుమికూడారు. ఏమిటి? అని విచారించగా "కల్లూరి చంద్రమౌళిగారిని పోలీసులు అరెస్టు చేశారు. వారు జైలుకెళ్ళడంతో, వాళ్ళ అమ్మ ఏడుస్తుందని" అక్కడున్న వాళ్ళు చెప్పారు. మోపర్రులో, స్వాతంత్ర్యోద్యమంలో తొలిసారి అరెస్టయి, జైలుకెళ్ళిన వ్యక్తి చంద్రమౌళి అన్నయ్యగారే, వారిని గూర్చి వినడం, వారి ఇంటిని చూడటం అదే మొదటిసారి అప్పటికే నేను గాంధీజీ పిలుపుతో ఖాదీ ఉద్యమంలో పాల్గొని, ఖాధీ వస్త్రధారణ ప్రారంభించాను.

నేను 1942 ఆగష్టులో "క్విట్ఇండియా" ఉద్యమంలో పాల్గొన్నాను. గుత్తికొండ రామబ్రహ్మంగారు, చిట్టూరి అన్నపూర్ణమ్మగారు, శాంత, నేను కలసి తెనాలి కోర్టు వద్ద పికెటింగ్ చేశాం.

"స్వరాజ్య సాధనకోసం అందరం కలసి పనిచేయాలి" అంటూ కోర్టు ఆవరణలో కరపత్రాలు పంచాను. వెంటనే పోలీసులు మమ్మల్ని అరెస్టుచేశారు. మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం మెజిస్ట్రేట్ నాకు 15 నెలలు కఠిన జైలుశిక్ష విధించారు. శిక్షనిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. జైలులో ఉన్నపుడే నేను 1943 జనవరి 26న జైలులో "జాతీయజెండా"ను ఎగురవేసి, సంచలనం సృష్టించాను. స్వయంగా జెండాను తయారుచేసి, జైల్లో వేపచెట్టుఎక్కి, జెండాను చెట్టుకు కట్టాను. ఆ దృశ్యాన్ని జైలు వార్డెన్ చూడటం, మందలించడం జరిగాయి. ఇది నా జీవితంలో చిరస్మరణీయ ఘట్టం. నాతోపాటు జైలులో 30మంది

మహిళలు ఉండేవారు. వారిలో వినయాశ్రమం (కావూరు)కు చెందిన తుమ్మల దుర్గాంబ (బసవయ్యగారి ధర్మపత్ని) కంచర్ల మాణిక్యం, కల్లూరి తులశమ్మ, సీతారత్నం ముఖ్యులు.

చంద్రమౌళి గారు రాజకీయ డిటెన్యూగా పలుమార్లు జైలుశిక్ష అనుభవించారు. చంద్రమౌళి అన్నయ్యగారు జైలునుండి విడుదలయ్యారు. అనంతరం వారు 1945లో విశాఖపట్నంలో కాంగ్రెస్ మహాసభను ఏర్పాటు చేశారు. ఈ సభకు జవహర్‌లాల్ నెహ్రూగారితోపాటు, మనరాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులు భోగారాజు పట్టాభి సీతారామయ్య గారు, మాగంటి బాపినీడు గారు, కలగర పిచ్చయ్య గారు రత్నమాంబ (మాగంటి అన్నపూర్ణతల్లి), గొట్టిపాటి బ్రహ్మయ్య గారు, తదితరులు హాజరయ్యారు. పొలాలలో వేదిక ఏర్పాటు చేసారు. నాయకులు కూర్చోటానికి మంచెలాగా స్టేజి నిర్మించారు. నేను పట్టాభి గారిని కలసి నమస్కరించాను. "స్త్రీలంతా ఒకే మాటపై ఉండాలి. దేశంకోసం మంచి పనులు చేయాలి" అని పట్టాభిగారు మహిళలనుద్దేశించి అన్నారు. నేను విశాఖపట్నం వెళ్తూ 5సం॥ వయస్సున్న మా అబ్బాయి ధర్మానందరావును కూడ వెంటతీసుకెళ్ళాను. చంద్రమౌళి అన్నయ్య గారు ఎంతో ఆప్యాయంగా మా అబ్బాయిని ఎత్తుకొని నెహ్రూగారి వద్దకు వెళ్ళారు. మా అబ్బాయిని నెహ్రూగారికి చూపిస్తూ "మా అల్లుడు" అని చెప్పారు. నేను నెహ్రూగారిముందే నిలబడివున్నాను. "వట్టొట్టి అల్లుడేలెండి" అని చమత్కరించడం నాకు గుర్తుంది. (చంద్రమౌళి అన్నయ్య గారికి ఒక్కతే కుమార్తె, పేరు హేమలత. అన్నయ్య మద్రాసులో వున్నపుడు హేమలత అనారోగ్యంతో మృతిచెందింది. కుమార్తె ఆకస్మిక మరణం చంద్రమౌళి అన్నయ్యను బాగా క్రుంగదీసింది). నెహ్రూగారిని దగ్గరగా చూసి ఆనందించాను. అనంతరం మహిళా మండలి సభ్యులందరం కలసి విజయనగరం పరిసర ప్రాంతాల్లో పర్యటించి, 10 రోజుల తర్వాత మోపర్రు చేరుకున్నాను.

చంద్రమౌళి గారి సలహాలు లేకుండా నేను ఏపనీ చేసేదాన్నికాదు. నన్ను అన్ని విధాల ప్రోత్సహించి, ముందుకు నడిపినవారు వారే!

చంద్రమౌళి గారు సత్యసంధులు నిరాడంబరజీవనులు – పరోపకార పరాయణులు. ఈ సుగుణాలే వారిని ప్రజలకు, నాటి దేశనాయకులకు సన్నిహితులను చేశాయి. అన్నయ్య ఎప్పుడు మోపర్రు వచ్చినా వాళ్ళ చెల్లెలు సీతారావమ్మగారి ఇంట్లో వుండేవారు. నేను వెళ్ళి భోజనానికి పిలిచేదాన్ని. వెంటనే వారు తన అనుచరులతో కలసి మా ఇంటికివచ్చి, తృప్తిగా భోంచేసి "అమ్మాయి వంట చాలా బాగుంది. వస్తానమ్మా" అంటూ వెళ్ళేవారు.

రామబ్రహ్మం అన్నయ్యగారితో చంద్రమౌళి అన్నయ్యగారి అనుబంధం విడదీయరానిది. వారిద్దరివ్యక్తిత్వం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది మోపర్రు గ్రామాభివృద్ధికి వారు చేసిన కృషి వెలకట్టలేనిది. స్వాతంత్ర్యానంతరం మా గ్రామానికి సబ్ "రిజిస్ట్రార్ ఆఫీసు" మంజూరు చేయించడంలో చంద్రమౌళి అన్నయ్యగారు ముఖ్యపాత్రవహించారు. ఆఫీసును ఎక్కడ పెట్టాలని ఆలోచిస్తున్న దశలో "అమ్మాయి! మీ ఇంట్లోనే రిజిస్టర్ ఆఫీసు పెడుతున్నాం" అన్నారు చంద్రమౌళి అన్నయ్యగారు. నేను సంతోషంగా అంగీకరించాను. అప్పుడు నేను అబ్బాయి చదువునిమిత్తం మచిలీపట్నంలో వుండేదాన్ని.

అలాగే! స్వాతంత్ర్యానంతరం మా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేశారు. కేంద్రం ప్రారంభోత్సవానికి చంద్రమౌళి అన్నయ్యగారు కుట్టియమ్మాళ్ గారిని ఆహ్వానించారు. కుట్టియమ్మాళ్ మలబారు ప్రాంత యం.ఆర్.ఎ హోదాలో కార్యక్రమానికి హాజరయ్యారు. కుట్టియమ్మాళ్ రాయవెల్లూరు జైల్లో నాతో పాటే డిటెన్యూగా వుండేవారు. నాతో ఎంతో సన్నిహితంగా వుండేవారు. అప్పుడు చంద్రమౌళిగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రమంత్రిగా వున్నారు. కుట్టియమ్మాళ్ భర్త మాధవమీనన్

విద్యాశాఖ మంత్రిగా వుండేవారు. ప్రారంభోత్సవసభలో నేను స్వాగతపత్రం చదివాను. ఈ సభలో "కుట్టియమ్మాళ్‌కు వెండితాళంచెవిని బహుకరించాం. అయితే కుట్టియమ్మాళ్ బహుమతిని స్వీకరించేందుకు నిరాకరించారు. "నేను ఇలాంటి బహుమతులు స్వీకరిస్తే భవిష్యత్తులో ఇలాంటి బహుమతులు ఇంకావస్తాయనేభావంతో మా పిల్లలు ఆశపడతారు. కనుక బహుమతులు స్వీకరించడం మంచిపద్ధతికాదు" అన్నారు. కుట్టియమ్మాళ్ కోరిక మేరకు వెండితాళం, తాళంచెవిని వేలం వేసి, ఆడబ్బును ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి ఖర్చు చేయడానికి గ్రామపెద్దలు నిర్ణయించారు. సభలో వున్న చంద్రమౌళి అన్నయ్యగారు, జిల్లా కలెక్టర్‌గారు, చల్లపల్లి జమిందారు యార్లగడ్డ శివరామ ప్రసాద్‌గారు తదితరులు కుట్టియమ్మాళ్‌ను అభినందించారు.

చంద్రమౌళి గారు రెవిన్యూ, దేవాదాయ మంత్రిగా వున్నపుడు అప్పటి ప్రభుత్వం స్వాతంత్ర్యసమరయోధులకు 5ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్టభూమిని పంపిణీచేసింది. చంద్రమౌళి గారి నిస్వార్థ, నిరాడంబర జీవనాన్ని ఆదర్శంగా తీసుకున్న నేను, ప్రభుత్వభూమిని స్వీకరించలేదు. నేను ఇప్పటి వరకు స్వార్థంతో ఏపనీ చేయలేదు.

స్వాతంత్ర్యోద్యమకాలంలో తెనాలి కేంద్రంగా జరిగిన అన్ని ఉద్యమాలకు చంద్రమౌళి అన్నయ్యగారే మార్గ నిర్దేశం చేసేవారు. 1946లో గాంధీజీ యడ్లపల్లి గ్రామాన్ని సందర్శించినపుడు, మొత్తం కార్యక్రమాన్ని చంద్రమౌళి అన్నయ్యగారు గాంధీజీ ప్రక్కన వుండి నడిపించారు. గాంధీజీకి చంద్రమౌళిగారిపట్ల ప్రత్యేక అభిమానం వుండేది. నేను మా అబ్బాయిని తీసుకొని యడ్లపల్లి వెళ్ళి, గాంధీజీని దగ్గరగా చూచి, ఎంతో ఆనందించాను. నిడుబ్రోలులో ఆచార్యరంగా ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ పాఠశాలను చంద్రమౌళిఅన్నయ్యగారు హజరయ్యారు. భారతీదేవి గారితో వున్న అనుబంధం వలన నేనూ నిడుబ్రోలు వెళ్ళి, తరగతులకు హాజరయ్యాను.

చంద్రమౌళి గారు కొంతకాలం గుంటూరులో కాపురంవున్నారు. ఆ కారణంగానే ప్రస్తుత 'చంద్రమౌళినగర్'కు ఆపేరు వచ్చింది.

చంద్రమౌళిగారి భార్య బుల్లెమాంబగారు ఉత్తమ ఇల్లాలు. పరోపకార పరాయణురాలు. అన్ని విధాల భర్తకు అనుకూలవతి. చంద్రమౌళిగారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకున్న ధర్మపత్ని. అలాంటి అర్ధాంగి మృతితో అన్నయ్య మానసికంగా క్రుంగిపోయారు. భార్య చనిపోవడం, మోపర్రులోని తమ అన్నయ్య కొడుకు బసవపున్నయ్యగారింటికి మకాం మార్చారు. అక్కడ వంటమనిషిచేత వంట చేయించుకుంటూ, జీవనం సాగించారు.

చంద్రమౌళిగారు ఓ వ్యక్తికాదు, ఓ సామూహిక రాజకీయశక్తి. తెనాలి ప్రాంత రాజకీయ చైతన్యానికి, ప్రజాజీవన వికాసానికి, గ్రామస్వరాజ్య సాధనకు వారు చేసిన కృషి అనన్యసామాన్యమైనది. ముఖ్యంగా మోపర్రుకు గుర్తింపువచ్చింది. సుమారు 60 సంవత్సరాల తమ సుదీర్ఘ రాజకీయ పయనంలో పరోపకారమే పరమార్ధంగా, ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా జీవనం సాగించారు. నిష్కామయోగిగా, నిస్వార్థత్యాగిగా 90 సంవత్సరాలనిండు జీవితాన్ని గడిపారు. 1992 జనవరి 21న మోపర్రులో తుదిశ్వాస విడిచారు.

అన్నయ్యగారు చనిపోయారన్న కబురు నాకు ఆలస్యంగా అందింది. అపుడు నేను మా అబ్బాయి డాక్టర్ ధర్మానందరావు వద్ద ఇంకొల్లులో (ప్రకాశంజిల్లా) వున్నాను. సకాలంలో కబురు అందని కారణంగా చంద్రమౌళి అన్నయ్యగారి భౌతిక కాయాన్ని చూడలేకపోయాను. నన్ను ఆ బాధ ఇప్పటికీ వెంటాడుతూనేఉంది. నన్ను ఎంతగానో అభిమానించి, స్వంతచెల్లెలుకన్న ఎక్కువగా నాకు అన్ని విధాల సహకరించారు. తోడబుట్టిన అన్నయ్యలు గోగినేని రంగయ్య, సీతారామయ్యలు ఉన్నా, చంద్రమౌళి అన్నయ్యే నాకు ఆత్మీయ బంధువు. ఆదర్శప్రజానాయకుడైన చంద్రమౌళిగారి కాంశ్యవిగ్రహాన్ని గుంటూరు చంద్రమౌళినగర్‌లో ప్రతిష్ఠిస్తున్నందుకు ఎంతో ఆనందంగావుంది.



# ధన్యజీవి


**రామినేని శివరామయ్య చౌదరి**
ప్రెసిడెంట్,
ధాన్యకటక ఎడ్యుకేషనల్ సొసైటీ, గుంటూరు

ప్రాత: స్మరణీయులు దేశ సేవాధురంధరులు అగు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు గాంధేయ సిద్ధాంతములు మూర్తీభవించిన రాజకీయ నాయకులు. వీరిది పటాటోపమెరుగని నిరాడంబర జీవితం. ఆంధ్ర రాజకీయ నాయకులలో నీతి, నియమం, శీలం గల సాటిలేని నాయకులు. స్వార్థ మెరుగని ధన్యజీవి, నిష్కళంక దేశభక్తుడు, జాతీయతావాది, ధార్మికభావ సంపన్నుడు, మానవతామూర్తి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు. ఆ రోజులలో గల రాజకీయ నాయకులను ధార్మిక విషయాలలో విశేషముగా ప్రభావితం చేసిన త్యాగధనులు. గాంధీజీకి నిజమైన వారసులు.

అనంతరకాలంలో చంద్రమౌళి గారు 'అపరరామదాసు'గా కీర్తిగాంచ బడటానికి తమ కుటుంబ వారసత్వమే ప్రధాన కారణము అని ఆయన రచనల వల్ల మనకు అర్థమౌతుంది. తల్లిదండ్రుల నుండి పుణికి పుచ్చుకున్న సుగుణాలే ఆయనలో మూర్తీభవించాయి. నిండు మనిషిగా తీర్చిదిద్దాయి. తమపై తమ తల్లి దండ్రుల ప్రభావాన్ని చంద్రమౌళి గారు యిలా తెలియజేశారు.

"అట్టి పుణ్యదంపతులగు వెంగమాంబ, సుదర్శనంగార్లకు బిడ్డలముగా జన్మించుటే మా సోదరీ సోదరుల కొక వరము. ఊహకందని యదృష్టము. ఇంత యుక్తాయుక్త వివేక జ్ఞానములను, భగవత్తత్త్వాను రక్తిని, సనాతన సంస్కృతి, సాహిత్యముల పట్ల గురుతర శ్రద్ధను, వేదధర్మ పాలనము పట్ల మొక్కవోని మమతను, సజ్జన సాంగత్యమును, సర్వదా ఆకాంక్షించెడి చిత్త వృత్తిని మాకు మాతల్లిదండ్రులు బాల్యము నుండియు నందించుచు వచ్చిరనుట అతిశయోక్తిగాదు. వారు మాకు సర్వసామాన్య బిడ్డలకు తల్లిదండ్రులిచ్చెడి యాస్తికన్న ఎన్నియో రెట్లు మిన్నగ ఎన్నదగినంత

యాస్తినిచ్చిరి. ఆస్తిక్యభావము నిచ్చిరి. అనంత మనోబలము నిచ్చిరి. ఆత్మశక్తి నిచ్చిరి, వ్యక్తిత్వము వర్ధిల్లుటకవకాశము నిచ్చిరి. వారింతకన్నా సంతానమునకు పంచి యీయదగినదేమున్నది?"




అట్టి పుణ్యదంపతులకు జన్మించిన కల్లూరి చంద్రమౌళి గారి ప్రత్యేకత, కష్టపడి పనిచేయటం. నైతిక విలువలకు ప్రాధాన్యం యివ్వటం, మాట నిలబెట్టుకోవటం ఆయన నైజం. గాంధీగారి పిలుపునందుకొని, మన స్వరాజ్య సిద్ధి కొరకు అలుపు ఎరుగని పోరాటం చేసిన నిష్కళంక దేశభక్తి గల ప్రజానాయకుడు. ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసి, అనేకసార్లు కారాగారశిక్షను అనుభవించారు.

స్వాతంత్ర్యం సిద్ధించక ముందు మద్రాసు ప్రావిన్స్‌లో ఓ.పి. రామస్వామి రెడ్డియార్ గారి మంత్రివర్గంలో స్థానిక స్వపరిపాలనా, సహకారశాఖ మంత్రిగాను (1947-49), ఆ తరువాత పి.యస్. కుమారస్వామిగారి మంత్రివర్గంలో (1949-52) స్థానిక స్వపరిపాలనా సహకారశాఖా మంత్రిగాను పనిచేశారు. ఆంధ్రప్రభుత్వములో బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రివర్గములో రెవిన్యూ మంత్రిగాను, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత సంజీవయ్యగారి మంత్రివర్గంలో దేవాదాయ మంత్రిగాను పనిచేశారు. ముఖ్యముగా భద్రాచల రామాలయ జీర్ణోద్ధరణ సంఘానికి అధ్యక్షులై అచట అనేక నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమములు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి అధ్యక్షులుగా కూడ పనిచేశారు.

తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషలలో పండితులైన వీరు 'రామాయణ సుధాలహరి', తదితర అనేక గ్రంథాలను రచించి, 'ఆర్షవిద్యాలంకార' అను బిరుదును పొందారు.

భారతీయ సంస్కృతి, నిష్కళంక జీవితము, ధార్మికత, నిరాడంబరత, త్యాగము, నిస్వార్థము మూర్తీభవించిన ధన్య జీవి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు. చిరస్మరణీయులైన వారి విగ్రహము గుంటూరు నగరమున ప్రతిష్ఠింపబడుట అందరికిని ముదావహము.

మిత్రులు డా॥ జాలాది బాబు రాజేంద్రప్రసాదు గారు చంద్రమౌళిగారి విగ్రహమును గుంటూరులో ప్రతిష్ఠింపవలెనను ఆలోచనను మన మిత్రుల వద్ద ప్రస్తావించి, అది కార్యరూపము దాల్చువరకు మిత్రులందరిని కలిసి, యీ కార్యక్రమమునకు పునాది వేసి, చంద్రమౌళి గారి యెడల వారికి గల గౌరవాభిమానములతో ఆ కార్యక్రమము ముందుకు కొనసాగునట్లు అందర్నీ ప్రోత్సహించిన వారిలో ముఖ్యులు. వారెంతయు అభినందనీయులు.



# కోటికి ఒక్కడు

- రచన **రామారావు మాదల,** ప్రాచార్యులు (విశ్రాంత)

కీ॥శే॥ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి ఊపిరి నీతి, నిజాయితీ, నిరాడంబరత. ఆయన ప్రాణం ప్రజాసేవజీవన విధానం ప్రజల కొఱకు, ప్రజల మధ్యనే -

పవిత్ర సంకల్పంతో నిబద్ధతతో కూడిన ప్రయాణం

గమ్యం చేరేవరకు మడమ తిప్పని మగధీరుడు - వీరి పేరిట గుంటూరులో చంద్రమౌళినగర్ నిర్మించారని ఈనాడు ఎంతమందికి తెలుసు?

వేలాది రాజకీయ "ఓక్ వృక్షాల" మధ్య వెలసి, ప్రజలకు సువాసనలు వెదజల్లిన ఏకైక "లిల్లీపుష్పం" శ్రీకల్లూరి. బ్రతికి ఉండగానే స్వంత ఖర్చులతో శిలావిగ్రహాలు వేయించుకొని, వారే ప్రతిష్ఠాపన చేసే దేశభక్తులున్న యీ సమాజంలో - నీతి నిజాయితీ లేని, సమాజాన్ని దోచుకొన్న క్రిమినల్స్ విగ్రహాలను నడిరోడ్డు మీద చూసి ప్రజలు "యీ దిష్టిబొమ్మలు ట్రాఫిక్‌కి అడ్డంగా నడిరోడ్డు మీద ఎందులకు" అని చీదరించుకొనే యీ రోజుల్లో ......... శ్రీ చంద్రమౌళిగారు పరమ పదించి షుమారు 25 సం॥లు గడిచినా ఆయన కంచు విగ్రహాన్ని గుంటూరు రింగురోడ్ చంద్రమౌళినగర్ కూడలిలో ప్రతిష్టిస్తున్నారంటే అది సామూహిక శక్తి - యీ తరం వారికి చాల మందికి ఆయన తెలియదు - తరం మారినా - పాత తరం వారు గుర్తించకపోయినా - ఎప్పటికీ ఆయన నిత్య కృషీవలుడు - సత్యం, ధర్మం, నీతి, నిజాయితీలు మూర్తీభవించిన మహాతపస్వి, రాజనీతిజ్ఞుడు - నిష్కళంక దేశభక్తుడు, మాట తప్పని, మడం తిప్పని మహా మనీషి.

వ్యవసాయ కుటుంబంలో జన్మించి, స్వయంగా వ్యవసాయం చేసి, రైతులకు ఆదర్శప్రాయులైనారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులుగ పదవికి వన్నె తెచ్చిన కడిగిన "ఆణిముత్యం".


రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక వరవడి సంతరించుకొని, ఎవరికీ అందనంత ఉన్నత శిఖరాలకు ఎదిగి, నిజాయితీ అంటే "చంద్రమౌళి గారే" నని, ప్రజాబాహుళ్యం కొనియాడారంటే, ఎంతవిలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారో మన ఊహకందనిది కాదు.

ఒకసారి గుంటూరులో మార్కెట్ నుండి కూరగాయల సంచితో ప్రయాణిస్తూ ఉండగా (సిటీ బస్‌లో) "మంత్రిగా జేసి ఇదేమిటని ఆయనను పరామర్శించగా" ఆయన "పనిలో దేముదున్నాడు". "Dignity of Labour" "Simple Living and High Thinking" - లో ఉన్న ఆనందం, తృప్తిని చెప్పి నన్ను ఆశ్చర్యమునకు గురిచేచారు. వారి దేహస్థితి చూచి బాధ పడ్డాను. కాని మానసిక ఉన్నత స్థితిని చూచి తలవంచి వందనం చేశాను.

భద్రాచలం శ్రీరామాలయం పునర్ నిర్మాణ పనుల సందర్భంలో శ్రీ కల్లూరి వారికి, ఆగమ శాస్త్ర నిపుణులకు అభిప్రాయ భేదం రాగా ఆకార్యక్రమంపై విమర్శలు వచ్చాయి. ఇప్పటి రాజకీయ వేత్తల మాదిరిగా కుర్చీకి అంటిపెట్టుకొని కూర్చోక, మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదలివేశారు.

అలంకరించిన అన్ని పదవులకు వన్నెతెచ్చిన కోటికొక్కడు శ్రీ కల్లూరి. గుంటూరు జిల్లాలో బోర్డు స్కూల్స్ (ప్రస్తుతం జిల్లా పరిషత్ స్కూల్స్) స్థాపించి, అనేక మందికి ఉద్యోగ అవకాశాలు చూపెట్టిన ఉదార స్వభావుడు. దాన ధర్మాలకు శ్రీ చంద్రమౌళిగారి ఇల్లు ఆరోజుల్లో పెట్టిన పేరు. ఆయన కున్న స్థిరచరాస్తులన్నింటిని ప్రజాసేవలో పోగొట్టుకొన్న ఏకైక వ్యక్తి శ్రీ కల్లూరి. ఆఖరి రోజుల్లో చంద్రమౌళినగర్‌లో నీడనిస్తున్న ఇంటిని కూడ "తెగనమ్ముకొని" అప్పులు తీర్చిన ఘనత ఆయనదే - జీవితాన్ని అన్ని విధాలా పండించుకొని, మనిషికి ఉండవలసిన అన్ని మంచి లక్షణాలు సంతరించుకున్న ప్రజాబంధువు శ్రీ కల్లూరి.

"చంద్రమౌళినగర్" 1వ లైనులో షుమారు 600 చ.గ. స్థలంలో శ్రీ చంద్రమౌళి గారి శిధిలావస్థలోని విగ్రహం వారి పేరిటి అప్పుడు నిర్మించిన గ్రంథాలయం ఉన్నాయి. ప్రస్తుతం ఆ స్థలం దురాక్రమణకు గురైనది.



మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

కల్లూరి వారి పేరిట సంస్థను ఏర్పాటుచేసి, చట్టబద్ధంగా ఆస్థలం స్వాధీనపరచుకొని, స్మారక గ్రంథాలయం స్మృతికార్యక్రమాలు కొనసాగించిన నాడే, ఆ మహానుభావుడుకి నిజమైన నివాళి అర్పించిన వారమౌతాము. అటుల కానియెడల "ఋణగ్రస్తులుగా" కలకాలం నిలిచిపోతాం.

సంపూర్ణ మానవుడిగా బ్రతుకు పండించుకొని భౌతికంగా దూరమై ఎన్నో ఏళ్ళు గడిచినా నేటికీ మన మనస్సుల్లో ఆయన జ్ఞాపకాలు శాశ్వత ముద్ర వేశాయి. "శ్రీ కల్లూరి" నిజంగా ఒక యుగ పురుషుడు - ఇటువంటి మహాపురుషులు కోటికొక్కడు మాత్రమే ఉంటారు. అట్టి మహానుభావునికి ఇవే మా హృదయపూర్వక నిజ నివాళులు.

**రామారావు మాదల**

ప్రిన్సిపల్ (రిటైర్డు)



# కర్మయోగి

- మిక్కిలినేని మదనమోహనరావు
రిటైర్డ్ లెక్చరర్

భారత స్వాతంత్ర్య సమరాన మహాత్ముని పిలుపు మేరకు మాతృభూమి కొరకు త్యాగాలు చేసిన తెలుగు వారెందరో. అందు కల్లూరి చంద్రమౌళి ఒక విలక్షణ సల్లక్షణ సమ్మానితులు. అటు రాజకీయాలలో ఇటు సాహితీ స్రవంతిలో అలవోకగా ఓలలాడిన మహా మనీషి. ఔదాత్తము, గాంభీర్యము, భక్తి, ప్రపత్తి పెద్దలయడ గౌరవము, పిన్నలయెడ ఆదరము మూర్తీభవించిన అచ్చ తెలుగు బిడ్డ. ఇంగ్లాండులో వ్యవసాయశాస్త్రాన్ని అధ్యయనం చేసినా స్వదేశాగమనానంతరం మన సంస్కృతీ సంప్రదాయముల నౌదలదాల్చి జాతికి జీవనాన్ని అంకితం చేసిన త్యాగశీలి. పదవుల నాసింపక ధనార్జనాపేక్ష లేక ఇచ్చిన పదవులకు వన్నెతెచ్చి ధనాన్ని దూరంగా ఉంచిన ఉన్నత మనస్కునికి జీవిత చరమాంకములో దక్కవలసిన గౌరవాన్ని కాని గుర్తింపును కాని యివ్వలేని దౌర్భాగ్యస్థితిలో మనమున్నా, ఆయన ప్రతిభను ఔన్నత్యాన్ని ఆయన గతించిన కొంతకాలానికైనా గుర్తించి కొంతమంది ఆయన శిలావిగ్రహం గుంటూరులో ప్రతిష్ఠించబూనుట కడు సమంజసము, ముదావహము.

శ్రీ కల్లూరి మాటలో, మంతిలో, కట్టులో, బొట్టులో, ఆచార వ్యవహారాలలో పదహారణాల అసలయిన సిసలయిన తెలుగు రైతు, గాంధేయుడు, సాహితీవేత్త, విమర్శకుడు అంతకుమించి తాత్వికుడు, భద్రాచల రామదాసంతటి రామదాసుడు. “రామాయణ సుధాలహరి” ఆయన రచనలకు మకుటాయమానం, రామాయణ సుధాలహరి నుదహరించకుండా ఆయన ప్రతిభను వీక్షించలేము. తనలోని విజ్ఞాన పిపాస, అచంచల రామభక్తి, విశ్లేషణాత్మక కథనం పరిశీలిస్తే ఆ గ్రంథము రామాయణ సమీక్షా, విమర్శా, విశ్లేషణా, అన్నీ కలిపిన సర్వస్వ రామాయణమా? అనే శంక రాకమానదు.

ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని చదివిన ఆయన వాల్మీకి కృత రామాయణాన్ని, సంఘాన్ని దృష్టిలో పెట్టుకొని జంతు పశుపక్ష్యాదులకు కథలో పాత్రకల్పించి యుగ ధర్మాన్ని చెప్పారని తెలియజేశాడు.

భద్రాచల దేవాలయన్ని అపర రామదాసు పోలి జీర్ణోద్ధరణతో కొత్త సొగసులు కల్పించుతూనే, అక్కడి పంచవటి, రామాయణంలోని పంచవటి కాదనే అభిప్రాయాన్ని సమర్ధించాడు. నాటి బళ్ళారి ప్రాంతాంలో నున్న అడవులు పర్వతాలు రామయణంలోని ఋష్యమూక పర్వతప్రాంతాన్ని ఆనాడే గుర్తించి, బాలగంగాధర తిలక్ అభిప్రాయాన్ని సమర్ధించాడు.

రామాయణ సుధాలహరిని ఆసక్తితో పరికిస్తే ఆయనలో నున్న తులనాత్మక పరిశీలన అర్థం అవుతుంది. మచ్చుకు ఆయన యిచ్చిన కొన్ని అభిప్రాయాలు -

ఉత్తర రామాయణం నిక్కచ్చిగా వాల్మీకి కృతమే. దీనికి తిరుగులేని సాక్ష్యాలు విశదీకరించాడు. వానరులు ముఖ్యంగా, వాలి వేష భూషా సంస్కారాలు, రామ సుగ్రీవుల మైత్రి, వాలి దహన సంస్కార విధి, హనుమంతుని సంస్కృత భాషాపాండిత్యం, వానరుల లలిత కళానైపుణ్యం, వారి ప్రతీకలైన పతాకాలు యిత్యాదులు వానరులు వాలాంగులు (వాలము - తోక) కాక కామరూపులైన నరులే. అలాగే రాక్షసులు పెను భూతాలు కాదు. ఆధ్యాత్మికత కొరవడిన, భౌతిక విషయలోలతకే ప్రాముఖ్యతనిచ్చిన ఆర్యులే. వారు చేసే యజ్ఞ, యాగాదులు, క్రతువులు అర్చనలు ఈ భావనకు ఆలంబన.

ఇలా రామాయణ సుధాలహరిలో ఆయనను కవిగా విమర్శకునిగా, విద్యావేత్తగా తాత్వికునిగా, దర్శించవచ్చు. ఈ గ్రంథములోని భాగాలు విశ్వవిద్యాలయాలలో పాఠ్యపుస్తకాంశంగా చేర్పించారు. చరిత్ర నన్వేషించుటకంటే గాధలు యదార్ధములేదా అని తర్కించటంకంటే వారిని ఆదర్శంగా తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయమని ఆయన సలహా.

వర్ణాశ్రమ ధర్మాలను గురించి పలువురు పలువిధాలుగా అభిప్రాయపడ్డారు. కులవ్యవస్థకు నాంది ఏదో ఇత మిద్దంగా తెలియదుగాని

ఈయన దృష్టిలో "వర్ణ" శబ్దము వృ-'వృణ్ వరణే' అనే శబ్దము నుండి వచ్చినది. అంటే తాను వరించినది. తన యిష్టము చొప్పున కోరుకొన్నది అని దాని మూల తత్వార్థం. వరణము జన్మము కాదు. వృత్తిని, మానవ స్వభావాన్ని అనుసరించి, మారిన పరిస్థితులను అనుసరించి ఉపయోగ అనుపయోగాలననుసరించి వచ్చినదేకాని జన్మమునకు, వంశానికి సంబంధించినది కాదు" ఎంత చక్కటి అభిప్రాయాలు!

చదువుకొనినది విజ్ఞాన శాస్త్రము (సైన్స్) ప్రవృత్తి తాత్వికత, వేందాంత వీక్షణం. ఎక్కువ కాలము చరించినది రాజకీయాలలో, కష్టాలలో, సుఖాలలో, పదవిలోనున్నపుడు పదవిలేనపుడు జయాపజయాలకు ఒకే విధంగా స్పందించాడు, అపవాదులు వచ్చినపుడు నేటి రాజకీయ వేత్తలలాగా వీధినపడి యాగీచేయలేదు. గాంధీజీ కావాలన్న గ్రామ స్వరాజ్యానికి అనుగుణంగానే పంచాయితీలకు అధికారాలు ఆదాయాలు ఎక్కువగా ఉండాలని 'పంచాయతీచట్టం' ఆనాడే తీసుకువచ్చి కొంత సఫలీ కృతుడయ్యాడు. 1980వ దశకములో రాజీవ్‌గాంధీ రాజ్యాంగ సవరణ బిల్లుకు (పంచాయితీలకు అధికారాలకు సంబంధించి) ఆనాడే చంద్రమౌళి పునాదులు వేశాడు. కాకపోతే నిజాయితీగల నిస్వార్థ రాజకీయనేతల కాలంపోయి తంత్రాల రాజకీయాలు మొదలై స్వాతంత్ర్యసిద్ధి అనంతర కాలంలో ఇలాంటివారికి స్థానం లేకుండాపోయింది. "అనుగ్రహం వచ్చినా ఆగ్రహం వచ్చినా ఈయనతో ప్రమాదమే. తనకు తగిలేదీ తెలియదు ఇతరులకు తగిలేదీ తెలియదు". ఆయన అనేకమందికి అవసరాన్నిబట్టి ఉద్యోగభిక్షపెట్టాడు. తను సెంటు భూమిని తీసుకోకపోయినా వందల ఎకరాలు ఉమ్మడి సహకార వ్యవసాయ పథకానికి ప్రోత్సాహమిచ్చి ఆవడికాంగ్రెస్ తీర్మానానికి అనుగుణంగా ఆలంబనగా నిలిచాడు. కొన్ని విమర్శలు చెలరేగినా తను తన పార్టీ నమ్మిన సిద్ధాంతమును అమలు పరచాడు. ఆయన అనేక విధాలుగా అనేకులకు సహాయ సహకారాలు అందించినా ఆయనను అందరూ మరచిపోయారు.

"కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన ।

మా కర్మఫల హేతు ర్భూ ర్మా తే సఙ్గో స్త్వ కర్మణి ॥ (గీ-2-4)

యోగస్థః కురు కర్మాణి సంఙ్గం త్యక్త్వా ధనంజయ ।

సిద్ధ సిద్ధ్యో: సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥ (గీ-2-48)


నీకు కర్మము చేయుటయందే అధికారము కలదు కర్మఫలమును ఆశించుట యందు ఏనాడును నీకు అధికారము లేదు. కర్మ ఫలమునకు నీవు కారణ భూతుడవు కాకుము మరియు కర్మలు మానుటయందును నీకు ఆసక్తి కలుగకుండుగాక.

నీవు యోగ నిష్ఠయందుండి సంగమును త్యజించి కార్యము ఫలించినను ఫలించకపోయినను సమానముగా నున్న వాడవై కర్మలను చేయుము. అట్టి సమత్వ బుద్ధియే యోగమనబడును.

ఈ గీతా కారుని భావాన్ని పూర్తిగా ఆచరించినవాడు శ్రీ కల్లూరి చంద్రమౌళి. భోగమునుండి త్యాగమువైపుకు, అహంకారము (నేను) నుండి ఆత్మవైపుకు దృష్టి మరల్చిన ఈ అపర రామదాసు కర్మయోగి కాక మరేమిటి? రామదాసువలే భద్రాచలాన్ని ఉద్ధరించాడు. అపవాదులు పడ్డాడు. కాని రామదాసువలె శ్రీరాముని ఎవడబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేవని నిలదీయలా తలవంచుకున్నాడు. భవబంధాలు తెంచుకున్నాడు. కరంచంద్ గాంధీ ఒక్కసారిగా మహాత్ముడవలేదు. కొంతకాలం మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీగానే ఉన్నాడు. సాధనతో మహాత్ముడయ్యాడు. ప్రపంచానికి ఆదర్శపురుషుడయ్యాడు. అలాగే కల్లూరి తన జీవిత చరమాంకంలో కర్మయోగిగానే తనువు చాలించాడు.

భావితరాలు ఆయనను ఆదర్శంగా తీసుకొని రాజకీయ ప్రక్షాళణ చేసి సురాజ్యాన్ని సాధిస్తారని ఆశిద్దాం. తెలుగు తల్లి మరచిపోయిన తన వైభవాన్ని తిరిగి సాధిస్తుందని నమ్ముదాం.

"Lives of great men all remind us
we can make our lives sublime"



# అపర భక్త రామదాసు - శ్రీ చంద్రమౌళి

ప్రొ॥ కొడాలి శ్రీనివాస్, గుంటూరు.

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు చేసిన సామాజిక సేవలలో అత్యంత ప్రాచుర్యం పొందినది భద్రాచలం రామాలయ పునర్నిర్మాణం. భద్రాచలం రామాలయం అనగానే స్ఫురణకు వచ్చే పేరు 'భక్త రామదాసు'గా కీర్తి గడించిన కంచెర్ల గోపన్న.

క్రీ॥ శ॥ 1675 ప్రాంతంలో ప్రజాధనాన్ని వెచ్చించి కంచెర్ల గోపన్న భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రులకు ఆలయాన్ని నిర్మించటం ఆభరణాలు చేయించటం, దానికి ఆనాటి గోల్కొండ నవాబు తానీషా ఆగ్రహించి గోపన్నను చెరసాలలో పెట్టడం, ఆతరువాత విడుదల చేయడం ఒక చరిత్రగా మనకు తెలిసిన విషయమే. ఆనాడు రామదాసు భక్తితో నిర్మించిన ఆ దేవాలయం 1960 నాటికి బాగా శిథిలావస్థకు చేరుకుంది. అప్పుడు శ్రీ దామోదరం సంజీవయ్య గారి మంత్రివర్గంలో దేవాదాయ, ధర్మాదాయశాఖా మంత్రిగా నియమితులైన శ్రీ చంద్రమౌళిగారు ఈ దేవాలయ పున:నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆయన అధ్యక్షులుగా రామాలయ జీర్ణోద్ధరణ సంఘం ఏర్పాటు చేసి రాష్ట్రం నలుమూలల పర్యటించి లక్షలాది రూపాయలు విరాళాలు స్వీకరించారు. తనవంతుగా తనకున్న రెండు ఎకరాల మాగాణి భూమిని అమ్మి ఆ ధనాన్ని విరాళంగా ఇచ్చారు.

ఆనాడు భద్రాచలం మారుమూల అటవీప్రాంతం. యాత్రికులకక్కడ ఏ సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో అత్యంత సుందరంగా భద్రాచల రామాలయాన్ని నిర్మించాలన్న ప్రగాఢ భక్తితో తమిళనాడు నుండి శిల్పాచార్యులను పిలిపించారు. రామదాసు నిర్మించిన ఆనాటి దేవాలయ నిర్మాణం ఆగమ శాస్త్ర ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు ఆలయ శిల్పి

గణపతి స్థపతి చంద్రమౌళిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయాన్ని సంపూర్ణంగా తిరిగి నిర్మిస్తున్నాం కాబట్టి ఇప్పుడు దాన్ని వాస్తుశాస్త్ర ప్రమాణంగా నిర్మించితే మంచిదని చెప్పగా వాటిలో సహేతుకమైన వాటిని పాటించాలని, ప్రాచీన సంస్కృతికి భంగం కలగరాదని చెప్తూతూ నూతన నిర్మాణానికి అంగీకరించారు. ఇది సనాతన ఛాందస వాదులకు మింగుడుపడక దానినొక వివాదంగా తెరపైకి తెచ్చారు.

## దేవాలయం - వాస్తువక్రతలు

ఆనాడు భద్రాచలం దేవాలయంలో వాస్తు వక్రతలుగా భావించిన వాటిలో ముఖ్యమైనవి, ప్రధానమైనవి మూడు దోషాలు.

1) దేవాలయ సింహద్వారం పశ్చిమాభి ముఖంగా ఉండటం. సాధారణంగా వైష్ణవ దేవాలయాలలో తూర్పు దిశకు అభిముఖంగా మూలవిరాట్ విగ్రహం ఉంటుంది. కాని ఇక్కడ మూల విగ్రహాలు పశ్చిమాభిముఖంగా ఉన్నాయి.

2) మూల విరాట్ విగ్రహం, శిల్ప శాస్త్ర ప్రమాణాలకు అణుగుణంగా లేకపోవటం, శ్రీరామ చంద్రునికి ఎడమ ప్రక్క సీతాదేవి, కుడి ప్రక్క లక్ష్మణ స్వామి ఉండటం సర్వసాధారణ సూత్రం. అయితే ఇక్కడ లక్ష్మణ స్వామి విగ్రహం రామునికి ఎడమ ప్రక్కన ఉంది. అలాగే సీతమ్మవారు రాముని ఎడమ తొడపై ఆసీనమై ఉన్న భంగిమ కూడా చాలా అరుదుగా ఉంటుంది. ఇంకా శ్రీరాముని కుడి హస్తంలో ఉండవలసిన సుదర్శన చక్రం ఎడమ హస్తంలోనూ, ఎడమ హస్తంలో ఉండవలసిన శంఖువు కుడి హస్తంలో ఉ ంది. మొత్తానికి ఇక్కడ 'కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్' అన్న చందాన ఈ విగ్రహాలు ప్రతిష్టించబడినాయి.

3) దేవాలయం యొక్క కొలతలలో ఆయాగణిత నియమాలు పాటించలేదు. దేవాలయం యొక్క రూపురేఖలు ఆదేవాలయం యొక్క గర్భగుడి కొలతలను బట్టి నిర్ణయించబడతాయి. దేవాలయంలో ఉండే ప్రతి నిర్మాణం గర్భగుడి కొలతల ఆధారంగా ఒక నిర్దిష్ట నిష్పత్తిలో మాత్రమే

నిర్మించాలి. లేని యెడల ఆలయ రూపురేఖలలో మార్పు వచ్చి దేవాలయం అంద వికారంగా తయారవుతుంది.

పైన పేర్కొన్న మూడు వాస్తు దోషాలలో మొదటి రెండు దోషాలను సరిచేయటం అంటే ఆనాటి ఆలయాన్ని సమూలంగా మార్చవలసి ఉంటుంది. అలా చేస్తే రామదాసు కట్టించిన ఆలయ ఆనవాళ్ళు చెదిరిపోయి సరికొత్త దేవాలయం మాత్రమే మిగులుతుంది. అందుకే సనాతన ఆర్షధర్మసూత్రాలపై అచంచల విశ్వాసంగల చంద్రమౌళిగారు మొదటి రెండు దోషాలను వదలి దేవాలయ సౌందర్యాన్ని దృష్టిలో నుంచుకొని దేవాలయ కొలతలకు సంబంధించిన దోషాన్ని మాత్రం సరిచేయటానికి అనుమతి ఇచ్చారు. ఈ చివరి దోషాన్ని సరిచేయటాన్ని కూడా ఆనాడు కొందరు సనాతన ఛాందసవాదులు జీర్ణించుకోలేకపోయారు. దేవాలయ జీర్ణోద్ధారణలో చంద్రమౌళిగారికి అడుగడుగునా అడ్డుతగిలారు. అసూయ, అహంభావ, అభిజాత్య, వర్గరాజకీయాలు పడగలు విప్పి బుసలు కొట్టాయి. రామదాసు కట్టిన గుడిని చంద్రమౌళిగారు తారుమారు చేస్తున్నారనే వాదంతో 1964లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి దేవాలయ పరిశీలనకు ఒక కమిటీని నియమించారు. ఈ విషయంలో తనను కనీసం సంప్రదించకుండా, వాస్తవాలను పరిశీలించకుండా ఏకపక్షంగా కమిటీని నియమించినందుకు బాధపడి దేవాలయ కమిటీకి, దానితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) పాలకమండలి అధ్యక్షపదవితో పాటు వేమూరు శాసనాసభా సభ్యత్వానికి (యమ్.యల్.ఏ) రాజీనామా చేసి విమర్శకుల నోళ్ళు మూయించారు. అసలు సిసలు గాంధేయవాదిగా, తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో ఉంచటానికి పదవిని తృణప్రాయంగా వదలిన వ్యక్తిగా కీర్తి గడించారు.


అనేక మంది ఆచార్యులను, సిద్ధాంతులను సంప్రదించిన తరువాత సంజీవరెడ్డిగారిచే నియమించబడిన కమిటీ కూడా చంద్రమౌళిగారి నిర్ణయం సరైనదని చెప్పటంతో ఆలయపనులు ముందుకు సాగాయి. ఆగమవాస్తు శాస్త్ర కొలతలతో నిర్మాణం కొనసాగింది.

## ఆలయ నిర్మాణం

ఆలయ నిర్మాణానికి కావలసిన రాయిని తమిళనాడులోని దిండివనం నుండి తెప్పించారు. పెద్దపెద్ద రాతిశిలలను కొత్తగూడెం వరకు రైళ్ళలో తెచ్చి అక్కడి నుండి లారీలలో గోదావరి నది గట్టుకు చేర్చారు. ఆతరువాత వాటిని ఇసుకలో నెట్టుకు వచ్చి లాంచీలలో కెక్కించి అతికష్టంతో భద్రాచలం చేర్పించారు. గర్భగుడి కంటే ముందుగా కళ్యాణమండపం నిర్మించారు. చంద్రమౌళినగర్‌లో 500 మంది శిల్పులు ఈ బహృత్ కార్యక్రమాన్ని చేపట్టారు. సకల కళాశోభితమైన ఈ కళ్యాణమండపాన్ని నిర్మించటానికి ఆరోజులలోనే దాదాపు 3 లక్షల రూపాయలు వ్యయమైంది. ఇంకా రామాలయానికి దక్షిణాన ఉన్న రంగనాయకులు గుట్టపై రామదాసు మందిరాన్ని నిర్మించారు. దీనిలో పచ్చరాయితో చేసిన ఆరు అడుగుల రామదాసు విగ్రహన్ని ప్రతిష్ఠించారు. రామదాసు కీర్తనలు, భక్తి తరతరాల వారికి తెలియజేసేలా నిర్మించిన ఈ నిర్మాణం అపురూపమైనది.

ప్రధాన ఆలయాన్ని పూర్తిగా నల్లరాతిలో సౌందర్య శిల్పాలతో అత్యంత కళాత్మకంగా నిర్మించారు. మహామండపాన్ని అష్ట లక్ష్ములు, దశావతారాలు, ఆళ్వారుల శిల్పాలతో అలంకరించారు. 32 టన్నులు బరువు గల ఏకశిలతో ఆలయ విమాన గోపురాన్ని నిర్మించారు. ఈ విమాన గోపురం మూడు అంతస్తులతో వివిధ దేవతామూర్తుల శిల్పాలతో శోభాయమానంగా రూపుదిద్దుకుంది.

1974లో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కోరికపై తిరిగి చంద్రమౌళిగారిని భద్రాచలం రామాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా నియమించారు. వెంటనే విశేషంగా విరాళాలు సేకరించి 127 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుగల చిత్రకూట మంటపాన్ని నిర్మించారు. సంగీత, సాహిత్య గోష్ఠులు నిర్వహించే ఈ చిత్రకూట మండపములో ఉన్న స్తంభాలపై గల అద్భుతమైన శిల్పాలు చంద్రమౌళిగారి కీర్తిని ఘనంగా చాటుతూ ఉంటాయి.



## అపర రామదాసు

ఆనాడు రామదాసు ప్రజల నుండి వసూలు చేసిన శిస్తుడబ్బు రామాలయ నిర్మాణానికి ఉపయోగించినట్లే చంద్రమౌళిగారు ప్రజల నుండి విరాళంగా పోగుచేసిన డబ్బుతో అదే రామాలయాన్ని పున: నిర్మించారు. ఆనాడు రామదాసు ప్రభువులచే నిందించబడి కష్టాలు పడినట్లే, చంద్రమౌళిగారు కూడ రాజకీయ నిందలు పడి కడిగిన ముత్యం వలె బయట పడ్డారు. రామదాసు రామునిపై కీర్తనలు, పద్యాలు వ్రాస్తే చంద్రమౌళిగారు 'రామాయణ సుధాలహరి' అనే ఉదాత్తమైన గ్రంథాన్ని వ్రాశారు. కంచర్ల గోపన్న రామసేవలో 'రామదాసు'గా ప్రసిద్ధి పొందటంలో ఎంత ఔచిత్యం ఉందో చంద్రమౌళిగార్ని "అపర రామదాసు"గా కీర్తించటంలో అంతే ఔచిత్యం ఉంది. మనసా, వాచా, కర్మణా, శ్రీరామచంద్రుని ఆరాధించిన చంద్రమౌళిగారు భద్రాచలం రామాలయ నిర్మాణ చరిత్రలో సుస్థిరమైన స్థానాన్ని కలిగి ఉంటారు.



# భారతమాత ముద్దుబిడ్డ - చంద్రమౌళి

డా॥ వడ్లమూడి సుబ్బారావు, U.S.A.

శ్రీ కల్లూరి చంద్రమౌళి మన దేశమే గర్వించదగ్గ మనిషి. ఆయన తెలుగు నాట పుట్టింది మన అదృష్టం. తెలుగులో సంస్కృతంలో పండితుడు. రామాయణ సుధాలహరి రచయిత. నిష్ఠాపరుడు. నిస్వార్ధంగా తెలుగు వాళ్ళ సేవలో తన జీవితమంతా గడిపిన సత్పురుషుడు. తన సర్వస్వం ప్రజలకు ధారపోసి, ధనికుల కుంటుంబంలో పుట్టి కూడా చిరు పేదగా, తను పుట్టిన ఊరు మోపర్రులోనే, 96 ఏళ్ళపుడు, చనిపోయారు. అంతటి మహనీయులు మన దేశంలో ఎందరో లేరు.

శ్రీ చంద్రమౌళి పై చదువుల కోసం ఇంగ్లాండ్ వెళ్లారు. అప్పట్లోని యువకులు, భారతీయులే కాకుండా బ్రిటిష్ వాళ్ళు కూడా, ఐ.సి.ఎస్ డిగ్రీని సంపాదించి ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగంతో దర్జాగా బ్రతకొచ్చు అనుకునేవారు. బ్రిటిష్ వాళ్ళు ఇండియా లో పనిచేసి రిటైరయి యు.కె. తిరిగివెళ్ళి వైభవంగా బ్రతికేవాళ్ళు. వీళ్ళని లండన్ వాళ్ళే "నవాబ్స్ ఆఫ్ లండన్" అని పిలిచేవాళ్ళు. మన దేశంలోని ధనికులంతా తమ పిల్లల్ని ఇంగ్లండ్ పంపిచేవాళ్ళు. అరబిందో ఘోష్ ని కూడా అదే కారణంగా అతని తండ్రి ఇంగ్లండ్ పంపించాడు చాల చిన్న వయసులోనే. కానీ అరబిందో చదువులు పూర్తయినాకూడా బ్రిటిష్ వాళ్ళ కింద పనిచెయ్యనని ఆ డిగ్రీని నిరాకరించి వెనక్కి వచ్చేసారు. స్వరాజ్యపోరాటంలో పాల్గొనేందుకు అరబిందో లాగే ఇవేవీ పట్టించుకోకుండా చంద్రమౌళిగారు అగ్రికల్చర్ సైన్సు లో డిగ్రీసంపాదించారు ఎందుకంటే మన ఆంధ్రులకు వ్యవసాయమే ముఖ్యం కనుక. ఆ డిగ్రీపూర్తి చేసి ఇండియా వచ్చిన వెంటనే అప్పటి బ్రిటిష్ భారత ప్రభుత్వం "మంచి" (అంటే లాభదాయకమయిన) ఉద్యోగం ఇచ్చింది. దాన్ని నిరాకరించి స్వరాజ్య పోరాటంలో చేరారు, ఎన్నోసార్లు జైలు పాలయ్యారు. బ్రిటిష్‌వాళ్ళ బుల్లెట్స్ కిగాని బయోనేట్స్‌కి గాని భయపడలేదు. సత్యాహింసలతో బ్రిటిష్ వాళ్ళని జయించాము. కానీ దాని తర్వాత మన దేశం చాలావరకు

పుచ్చిపోయింది. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో పరిస్థితి దిగజారింది. చీలికలు వచ్చాయి. స్వరాజ్య పోరాటంలో ఉన్న దేశభక్తి, ప్రజాసేవా పోయాయి. ఇప్పుడు మన నాయకులు చిన్నా,పెద్దా అందరూ ఎవరికి వారే. అధికారం ధనార్జన మాత్రమే వారి ధ్యేయం. ఏ విధంగా నైనా సరే ఎందరో లాభసాటి అవకాశాల కోసం రాజధానులకు తరలారు. చంద్రమౌళి గారు మాత్రం ఇక్కడే ఉండి తెలుగువాళ్ళ సేవలే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఎంత ఉత్తముడంటే, సదాచారులంటే ఏ విధంగా ఉండాలో నైతిక విలువలు నడవడి అంటే ఏమిటో తన జీవితంలో పాటించి అందరికీ బోధించారు.

నిరుపేద అయిపోయి చివరిదశలో నికృష్టమయిన పరిస్థితిలో కూడా చాలా ప్రశాంతిగా కనుమూశారు. అంత నిర్మలంగా ఎలా జీవించారు. మహాభారతంలో ఓసారి విదురుడిని ధృతరాష్ట్రుడు ఇలా అడిగాడు. "నాకు శాంతి లేక భయంతో నిదుర కరువయింది. ఏం చెయ్యను?" అని. దానికి విదురుడు "నియత తపమును నింద్రియ నిగ్రహంబు భూరివిద్యయు శాంతికి గారణములు, వాని అన్నిటికంటే మేలయిన శాంతి కారణము లోభముదుగుట కౌరవేంద్ర!" అని సమాధానమిచ్చాడు. శ్రీ చంద్రమౌళి లోభాన్ని దూరంగా ఉంచాడు. ఏనాడూ రాజకీయ పదవుల కోసం ప్రాకులాడలేదు. తోటి వాళ్ళంతా స్వరాజ్య పోరాటంలో పని చేసినందుకు ఫలితంగా పదవులతో సంపదలతో తూల తూగిపోతుంటే, ఈయన ఇంత నిష్కల్మషంగా ఎలా ఉండగలిగారు? దాని సమాధానం వాళ్ళింట్లో దొరుకుతుంది. శ్రీ చంద్రమౌళి ఒక ఆధ్యాత్మిక కుటుంబంలో పెరిగారు. భౌతిక శరీరం కన్నా మానవాత్మ ప్రబలమయినది అని తలిచే కుటుంబం. రాత్రింబగళ్ళు రామనామ సంకీర్తనం వినిపించే కుటుంబం. వాల్మీకి రామాయణ సందేశాన్ని నిరంతరంగా పాటించాడు. తను వ్రాసిన రామాయణ సుధాలహరి పుస్తకాన్ని తల్లిదండ్రులకు ఇలా అంకితమిచ్చారు. "భగవద్భక్తులు అతిథి సేవా పరులు ఆదర్శ గృహస్థులు అస్మజ్జననీ జనకులు శ్రీ వెంకమాంబకు కీ.శే. సుదర్శనార్యులకు" శ్రీ చంద్రమౌళి సంస్కృతంలోనూ తెలుగులోనూ పండితుడు. శ్రద్ధగా వాల్మీకి రామాయణం ఎన్నోసార్లు చదివారు. తన వ్రాతలతో గాంధీజీ "రామరాజ్" అనే పాతకాలపు భారతీయ సంస్కృతిని అందరికీ మళ్ళీ ఓసారి పరిచయం చేయ్యాలనుకున్నారు. రామాయణంలోని అద్భుతమయిన కవిత్వ సౌందర్యాన్ని,

దాంట్లోని సామ్యం, లౌక్యం, నైతం గురించిన కాలాతీత సందేశాలని అందరికీ అర్థమయేలా వ్యాఖ్యానించారు. తన మిత్రుడు ఉభయభాషా ప్రవీణ శ్రీ వడ్లమూడి వెంకటరత్నము గారితో కలిపి రామాయణ సుధాలహరిని రచించారు. శుద్ధమయిన సులభమయిన తెలుగులో వ్రాసారు రామాయణంలోని విలువలేమిటో అవి ఏవిధంగా మన ప్రస్తుత ప్రపంచానికి వర్తిస్తాయో తెలిపారు.

ఈ "సుధాలహరి" రామాయణమను సర్వోత్తమ కావ్యమునుండి కవికిని, గావ్యమునకును మహోన్నత స్థితి వచ్చుటకుగల ముఖ్య కారణముల నన్నిటిని మృదుమధురముగ నాంధ్ర వచన శైలిలో, చిన్న చిన్న వాక్యములతో, పండిత పామర పేద్యమగునట్లు చదువ జదువ హృదయములందానంద ముప్పొంగి వెల్లివిరియునట్లు చిత్రింపబడి యున్నది. కర్ణ పేయమై హృదయానందకరమగు నిట్టి వచన కావ్యము వ్రాయుట దుష్కరము. ఈ గ్రంథకర్త తన బహుగ్రంథద్రష్టృత్వమును ఈ గ్రంథమున విశదీకరించెను. ఇంతియగాదు వైదేశికుల ద్వారా గాని, తత్సంపర్క దోషముగల స్వదేశీయుల ద్వారాగాని శ్రీ రామాయణమునకు గల్గిన యపఖ్యాతిని లీలగా నిరాకరించి దానికి గొప్ప తేజస్సు ఘటిల్లజేసెను. ఈ "సుధాలహరి" రచయిత మృదుల మధుర లలిత వచన రచనా చతురుడును, తత్ప్రియుడును.

అజ్ఞానాన్ని దూరం చేసి మానవుడి యథార్థ రూపమేమిటో తెలుసుకోమని చెప్పారని వాల్మీకిని స్తుతిచేశారు శ్రీ చంద్రమౌళి. రామాయణం వీటి గురించి చెబుతుంది – నమ్రత, త్యాగం, దృఢ సంకల్పం, సహిష్ణత, ధైర్యం, కర్తవ్య పాలన, వైరాగ్యం, భీతి, క్రోధం, శ్రీచంద్రమౌళి అచంచల సంకల్పుడై మామూలు మనుషులకు సహాయ పడటంలో సఫలుడై శాంతి పొందాడు. ఆయనలో కర్మయోగిగా పేరొంది కర్మసిద్ధి పొందిన మిథిల మహారాజు జనకుడు, రాముడి మామగారు, చోటుచేసుకున్నారు. జీవితం అన్నది ఒక ప్రయాణం. చేపట్టింది ఏ పనైనా దాంట్లో పరిపూర్తి సంసిద్ధి ఏకాగ్రతతో నిర్మలమైన భావంతో సాధించాలి అన్న తపనతో చేయాల్సిన ప్రయాణం. భయమూ వ్యాకులతతో కూడిన స్థితినుండి శాంతియుతమైన పరమపదం చేర్చే ప్రయాణం. మన దేశంలో ఇది ఎన్నో సార్లు రుజువయింది. శ్రీ చంద్రమౌళిగారు మరొక్కసారి చేసి చూపెట్టారు.



# IN MEMORIAM

**Dr. Vadlamudi Subba Rao,** U.S.A

Honorable Sri Kalluri Chandramouli was a proud citizen of India and the pride of Andhra. He was a great litterateur, scholar and writer. He devoted his entire life to public service without ever aspiring for political power or material comforts. He preferred self abnegation over self-possessions. While fellow politicians accumulated power and wealth, and chose opulent living in stately mansions in cities, Mr. Chandramouli gave away his family possessions for the freedom movement and died poor in his native village of Moparru. Such was the life and legacy of Mr. Chandramouli, a man of impeccable character and nobility.

Mr. Chandramouli was far ahead of his times. He was the first in the region to go to England for higher studies. At that time the youth of India as well as of Great Britain used to clamor to obtain ICS degrees because an ICS officer was awarded prestigious and lucrative jobs in the Indian Civil Service (ICS). When the British ICS officers returned home after retirement in India, they lead such extravagant lives that fellow Londoners used to call them "the Nababs of London". That was also the reason that Aurabindo Ghosh and his brother were sent by their affluent physician father of Calcutta to study in England at a very early age. Aurabindo was so brilliant that none was close to him in studies and he was super qualified to get the most coveted degree in the British Empire. Yet he refused to accept the degree and serve Britain and chose instead to serve India by freeing her from the oppressive British rule even though it entailed great personal

sacrifice involving even danger to his life. However, the luster, fame and wealth did not lure Mr. Chandramouli to travel to England. Instead he chose to specialize in the science of agriculture to help the rural population of Andhra where agriculture is the primary occupation. When he returned to India after graduation the government of India offered him a very lucrative and prestigious job in the state which he spurned. He then joined the Congress movement readily to free India from foreign rule and chose incarceration in British jails throughout his adult life. Finally when India gained independence, the situation in the country took a sharp downturm. During the independence movement, the nation marched en masse from the fierce and tumultuous North West Frontier Province to the silent, pristine beaches of Kanyakumari facing British bullets and bayonets fearlessly and brought down the mightiest military power on earth with the simple weapon of love and nonviolence. However fissures developed in the Indian society as soon as the British departed. The pre-independence euphoria of service to the nation and love of the country gave way to rampant corruption, power mongering and fast track wealth seeking in post-independent India. While lesser qualified politicians flocked to the capital, Delhi, seeking better opportunities to climb the political ladder, Mr. Chandramouli stayed put in the state mindful of his primary goal of serving the people. He was such an exemplary person that he set out to lay the foundation for the righteous behavior of the people based on ethical and moral ethos in public life and root out the most insane and grotesque notions of greed, self and lust for power. It was under his president-ship of the Guntur District Congress Committee that Jawaharlal Nehru stumped the state espousing the Congress Manifesto of Poorna Swaraj.

Mr. Chandramouli had his higher education in Great Britain. He was a scholar in Sanskrit and Telugu. He inherited considerable wealth. He was minister in the governments of the composite state of Madras, of Andhra and of the Andhra Pradesh. He died at the same place where he was born six years short of a century in absolute peace and tranquility albeit in abject poverty and oppressive living conditions. How could he be so serene under such harsh circumstances? King Dhritarastra asked his younger brother Vidura for advice as how he could get peace of mind which he lacked badly and consequently could not even sleep out of fear. Vidura replied thus:

Niyata tapamunu nindriya nigrahambu bhurividyayu santhiki garanamulu, Vaani annitikante melayina santhi kaaranamu lobhamuduguta kouravendra నియత తపమును నింద్రియ నిగ్రహంబు భూరివిద్యయు శాంతికి గారణములు, వాని అన్నిటికంటే మేలయిన శాంతి కారణము లోభముడుగుట, కౌరవేంద్ర!

Mr. Chandramouli kept లోభము (lobhamu) at bay and retained his personal integrity in tact shining brightly like a jewel (bhushanam భూషణం). But how could it be possible for someone, anyone, to be so detached under the present circumstances in the country? The answer is not too to find. Mr. Chandramouli was raised in a devout spiritual family where the exaltation of the human spirit prevailed over the physical body. The house-hold resounded with the recital of RAMANAMA SAMKIRTANAMU endlessly day and night. With roots in such a pious home inhabited by saintly people, Mr. Chandramouli tried to live every moment of his life with a conscious effort to live the message of Valmiki and of Ramayana. In the dedication of his book, Ramayana Sudhalahari (RS రామాయణ సుధాలహరి), he described his parents as follows :

BHAGAVADBHAKTHULU

ATHIDHI SEVA PARULU

ADARSA GRIHASTHULU

ASMAJJANANEE JANAKULU

SRI VENKAMAMBA KU

Ki.se. SUDARSANAARYULA KU

Always willing to take things in stride and mindful of his sacred duty to the public, Mr. Chandramouli resorted to writing to resuscitate the bright cultural heritage of India and awaken the people to its glorious past which Gandhiji used to call 'RAMRAJ'. To that end he read Valmiki, the first and foremost poet of he world with an abiding interest. He enjoyed so thoroughly the exquisite beauty and elegance of the poem and its timeless message to man about his moral and ethical behavior in society, that he felt duty-bound to provide the Telugu speaking people its enlightened purport. With his close friend Ubhaya Bhasha Praveena Sri Vadlamudi Venkataratnamu by his side, he wrote 'Ramayana Sudhalahari', an emerald like beauty in precise and lucid Telugu prose extolling the virtues and relevance of Ramayana to the human society.

Avadhanavarya Sri Kasi Krishnamacharya opined as follows on the book and its author. 'Mr. Chandramouli demonstrated in RS his superb knowledge and understanding of world classics. He was able to dispel the misrepresentation of Ramayana in foreign circles with ease and dexterity and restored its great magnificence, (apakhyatini leela ga nirakarinchi daniki goppa tejassu ghatilla jesenu అపఖ్యాతిని లీలగా నిరాకరించి దానికి గొప్ప తేజస్సు ఘటిల్లజేసెను) . The way he presented the literary beauty of Ramayana is unparalleled. He has written RS in such lucid and

splendid style (mrudu madhuramagu andhra saili మృదు మధురమగు నాంధ్ర శైలి) that reading or listening to it brings the same type of joy as reading or listening to Ramayana does. It is very difficult to write such beautiful Telugu prose. Ee Sudhalahari rachayitha mrudula madhura lalita vachana rachanaa chathurudunu, thathpriyudunu. Veerinkanu itti grandhamulanu vrasi lokoddharakulagudhuru gaka! (ఈ సుధాలహరి రచయిత మృదుల మధుర లలిత వచన రచనా చతురుడును, తత్ప్రియుడును. వీరింకను ఇట్టి గ్రంథములను వ్రాసి లోకోద్ధారకులగుదురు గాక!)

Mr. Chandramouli extols Valmiki for making a terse statement that man should pierce the veil of ignorance that covers the human mind and discover the true self, yathartha rupamu (యథార్థ రూపము). Ramayana declares several steps to recognize the true self. These include subjugation of self, sacrifice, steadfastness, fortitude, courage under attack, devotion to duty, freedom from attachment, fear and anger. Mr. Chandramouli wanted to bring about a spiritual awakening in the people extinguishing selfish craving and with it fear and anxiety the type of which King Dhritarastra experienced. Such an awakening results in a perfect state of peace and tranquility, a state that can only be experienced By an individual but can not be described. Mr. Chandramouli demonstrated what had been demonstrated all along in India from the time of the Rajarshi Janaka to the present that life is an amazing journey, a transcendental ascendance form fear and anxiety to eternal bliss.



# సద్గుణశీలి కల్లూరి చంద్రమౌళి

**డాక్టర్. రవీంద్రనాథ్, గుత్తికొండ**
ఎడిసన్ న్యూజెర్సీ, యు.యస్.ఎ

"మీ ఊరు ఏ ఊరు? అని అడిగినప్పుడు నా సమాధానం "మాఊరు గుంటూరుజిల్లా, తెనాలి దగ్గర మోపర్రు. ఆంధ్రరాష్ట్రావతరణ జరుగక ముందే అనేక దక్షిణ భారతీయప్రాంతాలను కలిపి మద్రాసు ఉమ్మడి రాష్ట్రంగా పరిగణించబడిన సమయంలోనే స్థానిక స్వపరిపాలన శాఖామంత్రిగా ఉన్న కల్లూరి చంద్రమౌళిగారి గ్రామం అన్నతరువాతనే మోపర్రు గ్రామ తదితర ప్రముఖుల పేర్లను వక్కాణించడం ఇప్పటికీ జరుగుతునే ఉంది.

కల్లూరి చంద్రమౌళిగారు గౌరవనీయ ప్రజానీకంలో అగ్రశ్రేణికి చెందిన ఒక మణిపూస. ఆయన నిస్వార్ధపరులు, మార్గదర్శి, ఆదర్శమూర్తి, తెలుగుభాషా ప్రవీణ, నీతినిజాయితీలకు మారుపేరుగా నిలచిన అమాత్యులు, శాసన సభ్యులు, పరోపకారి, దైవభక్తులు, నిగర్వి.

కల్లూరి చంద్రమౌళిగారు, వారికుటుంబసభ్యులు మా కుటుంబమునకు సన్నిహితులు. మా నాయనమ్మ గోవిందమ్మగారి తరువాత పదినెలలకు పుట్టిన సమకాలికులు ఆయన. గుంటూరులో చంద్రమౌళినగర్ కట్టించవలయునన్న ఆలోచనను తలపెట్టి సాధించిన కొడాలి అప్పయ్యచౌదరిగారు మా నాయనమ్మకు చిన్న తమ్ముడు. స్కాట్‌లాండ్‌లో విద్యనభ్యసించి, స్వగ్రామానికి చేరి, భారతీయ స్వాతంత్ర్యోద్యమం సందర్భంగా మహాత్మాగాంధీ గారిని మోపర్రుకు రప్పించి మాతండ్రి గుత్తికొండ రామబ్రహ్మంగారిని పద్నాలుగవ ఏటనే ఉద్యమ కార్యకర్తగా మారుటకు దోహదమిచ్చినవారు చంద్రమౌళిగారు. చంద్రమౌళిగారు విదేశీవస్త్రధారణ విడనాడి ఖద్దరునే ధరించి అనేక మందికి మార్గదర్శికావటం ఒక ప్రత్యేక విశేషం. చంద్రమౌళిగారిని ఆదర్శంగా తీసుకొని మాతల్లి బాలామణిగారు, మానాన్నగారు రాట్నాలు వడుకుతూ, ఖద్దరును ధరించిన ఆదర్శదంపతులు. మోపర్రులో మర్రులగుంట దగ్గర మంచి నీటి బావిని త్రవ్వించినవారు, శ్రీచోడేశ్వర దేవాలయానికి ప్రహరీ గోడకట్టుటకు ప్రేరేపించినవారు అయిన కల్లూరి జగన్నాయకులుగారు మాతల్లిగారికి ముత్తాత. మానాన్నగారి తండ్రి సుబ్బయ్యగారు మానాన్నగారికి ఎనిమిదవ ఏటనే పరమపదించగా, ఆలోటును తీర్చుటకు మానాన్నగారిని ఎత్తుకొని తీసుకువెళ్ళి పెండ్లీపీట

మీద కూర్చోబెట్టిన కొడాలి చెంచయ్య గారు చంద్రమౌళి గారి బావగారు. చెంచయ్యగారి కుమార్తె భవానీగారు, మాతమ్ముడు సుధీర్‌బాబుకు, నాభార్య పద్మావతికి గురువిణి.

"సొంతలాభం కొంతమానుకొని, పరులకోసం పాటుపడవోయ్" అన్న పిలుపుకు నడుం కట్టిన చంద్రమౌళిగారు తనకుకేటాయించిన ఉన్నత ఉద్యోగాన్ని, వంద ఎకరాల భూమిని పరిత్యజించి పరదేశీయుల శృంఖలాల నుండి విముక్తి కొరకు శ్రమిస్తే భారతీయులందరకు మేలుజరుగునన్న భావనతో భారతీయ స్వాతంత్ర్యోద్యమము ద్వారా కృషిచేసిన ఆదర్శమూర్తి. వారి దృక్పథాన్నే అనుసరించి పరోపకారమే పరమ ధర్మమనినమ్మి మానాన్నగారు స్వాతంత్ర్య సిద్ది కొరకు కృషి చేయుటయేకాక, అరవైసెంట్ల భూమిని భూదానోద్యమములో ఇచ్చారు. మా ఇంటి ఆవరణలో ఉన్న బావిని కులమత భేదాలు లేకుండా అందరూ వాడుకునే విధంగా పరిస్థితులను కల్పించి ధన్యులైనారు. మోపర్రు గ్రామాభ్యుదయ పథకాలన్నిటిలోను అత్యంత శ్రద్ధ వహించి మోపర్రును ఆదర్శగ్రామంగా తీర్చిదిదుటకు కృషిచేసినందులకు గుర్తింపుగా ఊరిలో పెద్ద బజారుకు మా నాన్నగారి పేరును ప్రతిపాదించిన వారిని మందలించి పెద్దలయిన చంద్రమౌళిగారిపేరు పెట్టించారు. పెద్దల యెడల అట్టి గౌరవ భావన పిల్లల మనస్సులలో కలిగించుటయే మానాన్నగారి ముఖ్యోద్దేశము.

నేను దాదాపు రెండు సంవత్సరములకు ఒకసారి స్వగ్రామమునకు తరలివచ్చినపుడు చంద్రమౌళిగార్ని కలయుట, సంభాషణలలో పాల్గొనుట పరిపాటి అయినది. కాలక్రమేణా అవినీతి ప్రబలిపోతున్న రాజకీయాంశాలు మా సంభాషణలలో దొర్లుతూ ఉండేవి. ఆయన శిష్యరికంలో రాజకీయాలలో ప్రవేశించి, వీధి అరుగులపై నిద్రించిన వారే అవకాశవాదులై ఉన్నతస్థాయిలకు చేరి అక్రమపద్ధతుల వలన లబ్దిపొందిన వారిని మేకతోలుకప్పుకున్న వ్యాఘ్రములని ఈసడించుకొనెడివారు, చంద్రమౌళిగారు. 1929 లో కాంగ్రెస్ పార్టీలో చేరిన చంద్రమౌళిగారు జీవితాంతము కాంగ్రెస్ పార్టీ మూలసూత్రాలనే పాటించిన నమ్మకస్తులు. భారతదేశాన్ని కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా పరిగణించిన బ్రిటీష్‌వారిని పారద్రోలి స్వపరిపాలనతో దేశాభ్యుదయాన్ని చవిచూడవచ్చునని భావించిన భారత స్వాతంత్ర్యోద్యమకార్యకర్తలు ప్రజాస్వామ్యపాలన పేరిట ప్రబలుతున్న లంచగొండితనమును గమనించి, మనదేశమునకు ఏపాలన మంచిదా అన్న సంశయమును వ్యక్తపరుస్తున్నట్లు చెప్పి బాధపడేవారు ఆయన.

చంద్రమౌళిగారు మోపర్రు వచ్చిన సందర్భాలలో మా ఇంటికి తప్పక వచ్చేవారు. నాచిన్నప్పుడు వారి కాళ్ళకు నీళ్ళందించుట, త్రాగుటకు మంచినీటి గ్లాసు అందించుట నా సగౌరవపరిచర్యలు, నేను చదువులో ఒక్కొక్క మెట్టు పైకి వెళ్తున్నప్పుడు మానాన్నగారితో చంద్రమౌళిగారి వద్దకు వెళ్ళి వారిసలహాలను కోరేవాడిని. ఆయన సలహా ఎప్పుడూ ఇంకా పైచదువు చదువమనుటయే నేను అమెరికాలో చదువు కొని అక్కడే స్థిరపడి మోపర్రుకు తిరిగివచ్చి వారిని కలిసినపుడు, "జన్మభూమిని మరచిపోకుండా నీవు మీనాన్న చేస్తున్న సంఘసేవాకార్యక్రమాలకు సహాయ సహకారములనందించుట విశేషమని చెప్పుచూ, తదితరులు కూడా మాతృభూమికి తమ శక్తికొలది సహాయపడుట ధర్మమని గుర్తించవలయునని ఆశించుచున్నాను". అని తన ఉద్దేశ్యాన్ని వ్యక్తిపరచేవారు. గ్రామాభ్యుదయ కార్యక్రమాల్లో అవినీతిని అరికట్టుటకు మానాన్నగారు చేస్తున్న కృషిని హర్షిస్తూ అనేక సందర్భాలను ప్రస్తావించేవారు చంద్రమౌళిగారు. వారు గుంటూరులో చంద్రమౌళినగర్‌లోని స్వంతఇంటిలో నివసించుచున్నప్పుడు వారి సతీమణి బుల్లమ్మగారికి వంట సౌకర్యమునకు ఉపయోగపడునని ఒక ఎలక్ట్రికల్ బ్లెండరును బహుమతిగా అందించినప్పుడు వారు ఆనందముతోగైకొని తమ జీవితాంతము సద్వినియాగ పరచిరని మా తల్లిదండ్రులు నాతో చెప్పేవారు. చంద్రమౌళిగారి జీవిత చివరిదశలో తనకు బిడ్డలు లేని బాధను మానాన్న గారితో తరచు వ్యక్తపరచేవారు. మా నాన్నగారు ప్రతిరోజూ వారి దగ్గరకు వెళ్ళి పరామర్శించుట, వారికి అత్యంత ప్రీతికరమైన వంటకములను అప్పుడప్పుడు వారికి తీసుకువెళ్ళుట జరిగెడిది.

ఆయన మితభాషి, ఎవ్వరినీ తూలనాడేవారు కాదు. స్వదేశ, విదేశచదువులలో ఎంత ఉన్నత స్థాయికి వెళ్ళిననూ మాతృభాషను మరువరాదనియు, అనర్గళముగా మాట్లాడవచ్చుననియు నిరూపించిన మార్గదర్శి చంద్రమౌళిగారు మోపర్రులో 1962లో వారి దేశసేవకు గుర్తింపుగా "శ్రీకల్లూరి చంద్రమౌళి పంచాయతీ భవనము"ను ఆవిష్కరించిన రోజున కలెక్టరుగారు ఆంగ్లోపన్యాసము ఇవ్వగా చంద్రమౌళిగారే అతిసులువుగా వీనులవిందైన తెలుగుపదాలతో అనువదించి ప్రేక్షకులను ఆనందపరచిన దృశ్యం నామనసుకు హత్తుకు పోయింది. ఈ విషయంలో నా జీవితాంతం చంద్రమౌళిగారు నాకు మార్గదర్శి.

"ఏ దేశమేగినా, ఎందుకాలిడినా నిలుపరా నీజాతి నిండు గౌరవము. పొగడరా నీతల్లి "తెలుగు" భారతి"ని. అన్న సూక్తికి వన్నె తెచ్చిన వారు చంద్రమౌళిగారు నిజమైన సంఘసేవకుల విగ్రహాల ప్రతిష్ఠాపన ఎంత హర్షించదగిన విషయమైనను, ఆ విగ్రహాల పరిరక్షణ ఆచంద్రార్కము చేయవలసిన బాధ్యత సంఘము గుర్తించని యెడల ఆ సంఘ సేవకుల జ్ఞాపకమునకొక మచ్చ తెచ్చిన వారగుదురు కనుక ఈ విషయమందు సంఘము తగుశ్రద్ధ తీసుకొనుటయేకాక, ఈ సంఘసేవకుల గుర్తింపుకు ప్రతిరోజుకాని, ప్రతినెలకాని, లేక కనీసం ప్రతిసంవత్సరముగాని పురజనుల ఉపయోగార్ధము పురస్కారము, పాఠశాల, గ్రంథాలయము, ఉపకార వేతనముల వంటి కార్యక్రమములను నడుపుట సమంజసమని నాభావన. ఆయుర్వేద వైద్యశాల, ప్రాథమిక వైద్యకేంద్రము, సత్రము, చంద్రమౌళిగారి తమ్ముడు గోపాలస్వామిగారి సంస్మరణార్ధము శ్రీనాథ గ్రంథాలయము చంద్రమౌళిగారి ప్రేరేపణతో మోపర్రులో ఉద్భవించినవే.

## డా॥ గుత్తికొండ రవీంద్రనాథ్ గారి తల్లిదండ్రులు



**శ్రీ గుత్తికొండ రామబ్రహ్మం**

మోపర్రు



**శ్రీమతి బాలామణి**

మోపర్రు



# A TRIBUTE TO A NOBLE MAN

**Dr. V.Govardhana Rao***, Vice-Chancellor
Vignan University, Vadlamudi
*Also Professor, IIT Bombay

Sri Kalluri Chandramouli was a great scholar in Sanskrit and Telugu and author of many books useful for the society. He was a firm believer in Indian culture and heritage. This was evidenced by the fact that he sent his daughter for education under the guidance of learned Sanskrit pundits at Varanasi.

Sri Chandramouli was a true follower of Gandhiji and ardent supporter of non-violence. The common people were very close to his heart and always worked for their betterment economically and socially. His involvement in freedom movement was from the bottom of his heart. Because of this and his commitment, humility and emotional involvement, he could inspire the youth in villages and towns to actively participate in the freedom movement. He was one of the rarest people who gave away his family wealth to the needy fellow freedom fighters and for the freedom movement and kept alive the spirit of freedom struggle among the people in the region. It resulted to a sustained freedom movement in Tenali, and Moparru region which could bring to the notice of the national leaders like Mahatma Gandhi and Jawaharlal Nehru. In fact, Sri Chandramouli was instrumental for the visits of the Gandhiji and Nehru to Moparru, Tenali and near by places and they lauded him profusely of his convictions, commitment and sincerity.

Sri Chandramouli devoted his entire life to the public service without expecting any material benefits and in this process he neglected his family too. His wife Smt. Bullimamba was an ideal house wife respecting his view on freedom movement and public service and supported him whole heartedly. Such was the family traditions that Sri Chandramouli belonged to. No doubt, he was the son of soil not only of Moparru but also of Bharat.

I believe Sri Chandramouli had a great vision. He knew agriculture is important for the Indian economy as a whole and for Andhra Pradesh in particular. He was one of a very few people who went to England for higher education and chose to study Agricultural Science with a view to contribute in the field of Agriculture and help rural India. I guess he could be the first person who graduated in Agriculture from abroad from this region.

India, during 1950s and 60s experienced food shortage. During 1950s under "Grow More Food" scheme of Indian Government, Sri Chandramouli, when he was the minister, promoted community farming in Andhra Pradesh by distributing waste land to thousands of poor farmers. He was instrumental in promoting more than 20 Agricultural co-operative land colonizational societies in Andhra Pradesh. This scheme, over a period of time, immensely helped not only to improve the economic status of the farmers but also the State granary as well. It also helped combined with other polices, transforming the State to what is known as "Rice Bowl of India".

On a personal note, I would like to acknowledge that I belong to one of the many farmers' families who benefited from the above scheme. We are proud to say that our co-operative society was named after his father Sri Sudarsanam as "Sudarsana Colony Land Colonization Society near Ganapavaram of Bapatla taluk. Many of the people from Sudarsana Colony have been educationally and economically well-off, thanks to the vision of Sri Kalluri Chandramouli.

Sri Chandramouli was honored with "Swatantra Sainik Samman" by Government of India at the age of 91 years. He was also offered a special pension and land for his contribution towards freedom movement; both of them he gently refused. Such were the qualities like self esteem, selfless service without expecting any material benefit, kind heartedness, integrity with firm conviction, passion for work he had. They are very relevant in today's society.



# ఆదర్శమూర్తి

**డాక్టరు క్రొత్తపల్లి వెంకటనాగభూషణ్ కుమార్**
ప్రధానాచార్యులు
జె.కె.సి. కళాశాల, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితులు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని సైమన్ గో బ్యాక్, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన, హరిజనోద్ధరణ, సహాయనిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నవ్యక్తి చంద్రమౌళికి గ్రామ జీవనము, గ్రామ ప్రజలంటే అమితమైన ప్రేమ. భారత దేశం గ్రామాలయం. అధిక ప్రజలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. వ్యవసాయం వారి వృత్తి. మానవాళికి అవసరమైన ఆహారపదార్థాలన్నీ గ్రామాలందే పండిస్తున్నారు. అందువలన గ్రామప్రజలు సుఖ సంతోషాలతో ఉంటే దేశానికి పునాది బాగా ఏర్పడినట్లే అన్న నానుడికి కట్టుబడిన వ్యక్తి. జీవితాంతం గ్రామాలకు ఏమైనా చెయ్యాలనే తపన ఉన్నవ్యక్తి శ్రీ చంద్రమౌళిగారు.

పంచాయితీల తొలి చట్టబద్ధత చంద్రమౌళిగారి చలవే. గ్రామ వనరుల మీద గ్రామానికి అధికారం ఉండాలి, గ్రామ వనరులను పెంచాలి, గ్రామాలను పంచాయితీల క్రిందకు తీసుకువచ్చి వాటిని అభివృద్ధి పరచాలనే దృఢసంకల్పం కల వ్యక్తి. దీనికి అంకురార్పణం చేసింది గాంధీజీ. చంద్రమౌళిగారు ప్రజాప్రతినిధి అయినప్పుడు దీనిని అమలులో పెట్టటానికి సాహసించిన వ్యక్తి. తాను అనుకున్న నిర్ణయాన్ని తు.చ. తప్పకుండా పాటించటం ఆయన నైజం.

1938-42 సం॥రాల మధ్యకాలంలో గుంటూరుజిల్లా బోర్డు ప్రజలకు ఉపయోగపడే అనేక మంచి పనులు చేసింది. దీనితో మారుమూల గ్రామ ప్రజలకు కూడా శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు దగ్గర అయ్యారు.

ఆయన సహకారశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక సహకార సంఘాల ఏర్పాటుకు, వాటి అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి. 1950 సం॥లో సమగ్ర పంచాయితీరాజ్ చట్టాన్ని మొదటి సారిగా రూపొందించి, మద్రాసు

శాసనసభలో ఆమోదింపచేసిన వ్యక్తి. దీని ద్వారా పంచాయితీ అధ్యక్షులకు 'చెక్ పవర్' ఇవ్వటం జరిగింది. బాపూజీ కన్నకలలకు కొంత సాకారం వచ్చింది. భారతదేశం రిపబ్లిక్‌గా ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి చట్టంకూడా ఇదే. తన ఆలోచనలను ప్రభుత్వం ద్వారా ఆచరణలోకి తీసుకువచ్చి అమలుపరచిన నాయకులలో ప్రథములు శ్రీ చంద్రమౌళిగారు.

తన ఆలోచనలను పుస్తకరూపంలో తీసుకువచ్చిన వ్యక్తి చంద్రమౌళి గారు. తాను అర్థం చేసుకుంది నిర్మోహమాటంగా అచ్చురూపంలో తీసుకువచ్చిన వ్యక్తి. ఈ పుస్తకాలను సంఘానికి ఉపయోగపడేటట్లు రాయటంజరిగింది.

రైతురాజ్యాంగం, నానాదేశరాజ్యాంగాలు, భారతీయ ప్రతిభ, రామాయణ సుధాలహరి, మతం - భౌతికశాస్త్రం, అండాళ్‌వైభవం, పురుషార్థాలు, యుగసమీక్ష, వేదసుధాకరం, ఉజ్వల తరంగిణి, భాగవతసుధ, అర్ష సంస్కృతి, సీతామహాస్వాధ్వి, వివేకానందస్వామి అనే 14 పుస్తకాలను రచించారు.

ఫలాపేక్షరహితమైన సేవ నిజమైన సేవ. నిష్కామ కర్మ మాత్రమే నిజమైన తృప్తిని, ముక్తిని ప్రసాదిస్తుందని నమ్మే వ్యక్తి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు. ఉదాహరణకు: స్వాతంత్ర సమరయోధులకు ప్రభుత్వం ఇచ్చే 5 ఎకరాల భూమిని నిరాకరించిన వ్యక్తి. స్వంత ఆస్తిని కూడా గ్రామ ప్రజల అభివృద్ధికోసం ఖర్చుచేసిన వ్యక్తి శ్రీ చంద్రమౌళిగారు, కొండముది గ్రామంలో తనకున్న 5 ఎకరాల మాగాణి భూమిని దానం చేసిన వ్యక్తి. స్వాతంత్ర్య సమరయోధుల పింఛను సౌకర్యాన్ని తిరస్కరించిన వ్యక్తి శాసన సభ్యునిగా పనిచేస్తున్న కాలంలో జీత భత్యాలను తీసుకోవటానికి నిరాకరించిన వ్యక్తి. ఇటువంటి రాజకీయ వేత్తలు జిల్లాకు ఒక్కరుండినా భారతదేశం త్వరితగతిన అభివృద్ధి చెంది ఉండేది అనుటలో సందేహం లేదు.



# "ఆర్ష విద్యాలంకార" శ్రీకల్లూరి చంద్రమౌళి

డా॥ మిక్కిలినేని రామకోటేశ్వరరావు
Ph.D.(Sanskrit)

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి జన్మస్థానము గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, మోపర్రుగ్రామము. వీరి తండ్రిగారు శ్రీ సుదర్శనంగారు. వీరు పంచసంస్కారములు పడసిన పరమ వైష్ణవుడు, సనాతనాచారములకు సమారాధకుడు. భగవన్నామ సంకీర్తన మొనరించుతరి చెవిటి దైవమునకును చెవులు గింగురు మనవలసినదే. ద్వాదశ ఊర్ధ్వపుండ్రములు, తులసీపూసలతో ధళధళ లాడుచుండును. అట్లు ఆయన దేహము వైష్ణవ లక్షణములకు విలాసభూమి. తల్లి వెంకమాంబ పతివ్రతామతల్లి. సౌభాగ్యమునకు సదనము, శాంతగుణములకు విశ్రాంతి గృహము, మహాలక్ష్మికి మర్యాదనేర్పగల మాన్యురాలు. వస్త్రభూషణముల బీదతనము, దీనపోషణమున నిండుదనము. ఎముకలేనిచేయి. అర్థ రాత్రమందైనను ఆ ఇంటికి వచ్చి ఆకలితో పోవువారుండరు.

అట్టి వారి కడుపుపంట శ్రీచంద్రమౌళిగారు. అనంతరకాలములో చంద్రమౌళి 'అపరరామదాసు'గా కీర్తిగాంచడానికి తన కుటుంబ వారసత్వమే ప్రధాన కారణం అని అర్థమౌతుంది. తల్లిదండ్రులనుండి పుణికిపుచ్చుకున్న సుగుణాలే ఆయనలో మూర్తీభవించాయి. పల్లెటూరి జీవితమన్న ప్రాణము. వ్యవసాయమన్న పరమప్రీతి. ఆయన దృష్టిలో రైతు తుష్టియే దేశమునకు పుష్టి. కర్షకోద్ధరణకు కంకణము దాల్చి ఇంగ్లండు వెళ్ళి అచ్చట 'ఎబర్డీన్' విశ్వవిద్యాలయమునుండి వ్యవసాయ శాస్త్రములో పట్టభద్రులైరి. ఇంగ్లండులో నుండగనే ఆదర్శమానవులును, ఆధ్యాత్మిక వేత్తలునగు రామకృష్ణ పరమహంస, వివేకానందుడు మొదలైన మహనీయుల జీవితగాథలను పఠించిరి. వివేకానందుని గురువుగా భావించి వారి ఉపదేశములను, ఉద్బోధములను హృదయంగమ మొనరించుకొనిరి. వీరి ఆధ్యాత్మిక చింతనకు అదియే అంకురార్పణ యని చెప్పవచ్చును.

స్వదేశమునకు తిరిగి వచ్చిన పిదప దేశసేవావిధానము, సంఘోన్నతికి మార్గాన్వేషణ, గ్రామ పునర్నిర్మాణ పద్ధతులు, భారతీయుల ధర్మము – యివియే వారి సంభాషణ విషయములు.రాజకీయములలో ప్రవేశించి రైతు లోకమునకు మహోపకారము లొనరించినారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రమునకు అమాత్యపదవి నధిష్ఠించి గ్రామాభ్యుదయ సాధకములగు పంచాయితీచట్టము మొదలైన నవీన సంస్కరణలను ప్రవేశపెట్టిరి.ప్రజాసేవాభిలాషతో విప్లవాత్మక కార్యములెన్నియో సాధించి ప్రజానాయకుడై రాష్ట్రప్రజల మన్ననలను చూరగొనిరి.

1955వ సంవత్సరములో చంద్రమౌళిగారు రెవిన్యూ, దేవాదాయ శాఖామాత్యులుగా వుండిరి. ఆయనలోని ఆధ్యాత్మిక భావాలకు యీ శాఖ ఎంతగానో తోడ్పడింది. జీర్ణమైపోతున్న దేవాలయాల పునరుద్ధరణ చేయుటకు నడుంకట్టి తొలిగా శ్రీశైల దేవాలయ జీర్ణోద్ధరణగావించారు. అనంతర కాలంలో భద్రాచల రామాలయ జీర్ణోద్ధరణకు ఎంతగానో పాటుపడి పూర్తిగావించారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు నెలవైన సంస్కృత భాషను రాజభాషగా చేయాలని ఎంతగానో సంస్కృతీసంప్రదాయాలకు నెలవైన సంస్కృత భాషను రాజభాషగా చేయాలని ఎంతగానో ప్రయత్నించారు. దేవాదాయ శాఖామాత్యులుగా ఉన్నప్పుడు 1955 నవంబర్ 10,11, తేదీలలో తిరుపతిలో భారీస్థాయిలో ప్రపంచ సంస్కృత సదస్సును నిర్వహించారు. స్వర్ణపురిగా చారిత్రక ప్రసిద్ధిపొందిన పొన్నూరు (గుంటూరు జిల్లా) పట్టణంలో వెలసియున్న ఉన్న భావనారాయణస్వామి వారి దేవస్థానములో 1956 సెప్టెంబరు 16న జరిగిన కవిపండిత సభలోను ఆ తరువాత అన్నవరంలో జరిగిన పండిత పరిషత్ సభలోను పాల్గొని పండితులలో నూతనోత్తేజాన్ని రగిలింపజేశారు.

అనంతరం **రామాయణ సుధాలహరి** మొదలైన అనేక గ్రంథాలు రచించారు. వీరి ప్రతిభకు గుర్తింపుగా 29.10.1956న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో చంద్రమౌళిగారికి గొప్ప సన్మానము జరిగింది. రంగురంగుల పూలతో గజరాజును అలంకరించారు. ఆ ఏనుగుపై అంబారీ, దానిపైన వ్యాసపీఠం. ఆ వ్యాసపీఠంలో సరస్వతీ స్వరూపంగా కనిపిస్తున్న

గ్రంథం **రామాయణ సుధాలహరి** ని వుంచి ఆ విధంగా అలంకరించిన గజవాహనంపై పండితుల వేదఘోషతో ఆర్షసంప్రదాయానుసారముగా మేళతాళ మృదంగ నాదాలతో ఊరేగించిరి. ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ మూర్తిరాజుగారు చంద్రమౌళిగారి విజ్ఞాన సంపత్తిని, భక్తి ప్రపత్తిని, దేశ సేవానురక్తిని కొనియాడుచు సన్మాన పత్రము సమర్పింపగా సంస్కృత భాషావ్యాప్తికి వారు సల్పిన కృషికి కానుకగా అశేష పండిత ఆమోదముతో ఆనాటి సభకు అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సూరిభగవంతంగారి హస్తములమీదుగా శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని **ఆర్షవిద్యాలంకార** అను బిరుదుతో అలంకరించటం జరిగింది.

శ్రీకల్లూరి చంద్రమౌళిగారు వ్రాసిన **రామాయణ సుధాలహరి** సమగ్రమైన రామాయణ విమర్శన గ్రంథము. ఈ పవిత్ర గ్రంథము రాముని కీర్తివలె స్వచ్ఛమై, సీత శీలము వలె శుద్ధమును పవిత్రమునై, హనుమంతుని అవ్యాజభక్తివలె అవ్యాజమై, సుగ్రీవవిభీషణుల స్నేహమువలె స్నిగ్ధమైయుండి తన సుధాలహరిలో ఓలలాడివారికి క్షుత్పిపాసలుండనేరవనుట అతిశయోక్తిగాదు. ఇది రామాయణ వ్యాఖ్యానమా! విమర్శనమా! ఆంధ్రీకృత రామాయణమా! బహుప్రాణగ్రంథమా! కావ్యశాస్త్ర మీమాంసయా! వేదవేదాంగ సంగ్రహమా! సమగ్రసంస్కృత వాఙ్మయ సంగ్రహమా! అని పాఠకుడు ఆశ్చర్యచకితుడు కాకమానడు. ఏ విశ్వకళాపరిషత్తును ఇంత చక్కని పుస్తకము ప్రకటించియుండలేదు. ఇందు 1. ఆలోకనము, 2. కవి–కావ్యప్రశంస, 3. బాలకాండము, 4. అయోధ్యకాండము, 5. అరణ్యకాండము, 6. కిష్కిందకాండము, 7. సుందరకాండము, 8. యుద్ధకాండము, 9. ఉత్తరకాండము అను శీర్షికలతో 1264 పేజీలతో కూడినది.

**బాలకాండము:** 'తపస్స్వాధ్యాయనిరతం' అను శ్లోకముతో ప్రారంభమై 72 పేజీలలో దశరథుని పుత్రకామేష్టియజ్ఞము, విశ్వామిత్రుని యజ్ఞము, శ్రీరాముడు బల,అతిబల విద్యలు నేర్చుట, అహల్యనుద్ధరించుట, శివధనుర్భంగముచే కల్యాణ శుభము నొందుట, పరశురాముని చంపుట అహింసతో విడుటయు తపోధర్మమనియు నిర్ధారించి బాలకాండము తపః ప్రధానకాండమని పేర్కొనబడెను.

**అయోధ్యకాండము:** 168పేజీలలో 'గచ్ఛతామాతుల కులం భరతేన మహాత్మనా' అని గత్యర్థకమునొసగు శబ్దములతో నారంభమై భరతుడు శత్రుఘ్నునితో మేనమామ యింటికేగుట, దశరథుడు పరలోకమునకేగుట, రాముడు వనవాసమునకేగుటలతో ముగియుట ఎంతో యుక్తి యుక్తముగా వివరింపబడెను.

**అరణ్యకాండము:** 211 పేజీలలో కావింపబడిన కావ్యమీమాంస ప్రవిశ్యతు మహారణ్యం అను శ్లోక విమర్శనతో యిది ఆరంభమగును. ఇందు విమర్శకుని నిష్కామకర్మాచరణము ప్రతిబింబించు చుండును. రాముడు సత్యలోకప్రాప్తి కొరకు చేయబడిన సత్యశబ్ద నిర్వచనము పాండితీప్రకర్షకు జీవగర్రయై యున్నది. తాపసాశ్రమములు. సత్యలోకములన్నియు, వాని పవిత్రతను దెలుపుచు రాక్షస సంహారములో దండనీతి సూక్ష్మమును వివరించుచు 'నా విష్ణు: పృధీవీపతి:' అనుచో ప్రజలకు రాజునకు గల సంబంధమువంటిదని చేయబడిన సిద్ధాంతము మెచ్చదగినది.

**కిష్కింధకాండ:** 174 పేజీలలో కావింపబడిన రస చర్చ రామబల ప్రదర్శనము, హనుమత్సమావేశము, శరణాగతి-రాముడు పురుషోత్తముడగుట - స్నేహమహత్వము, అగ్నియే పరమాత్మ, ఆభరణ దర్శనము, వాలివధ, వాలి-రాముల సంభాషణము, సంపాతి-భరతనాట్యదుల గూర్చి చర్చించబడి సహేతుక సమాధానములొసంగబడెను.

**సుందరకాండము:** 181 పేజీలలో కావింపబడిన సుందరతర సమీక్ష, సుందరకాండమను పేరు ఏలకలిగెనో సోదాహరణముగా నిందు నిరూపితమైనది. దూతలక్షణము, ఆంజనేయ, శ్రీకృష్ణదౌత్యములలోని విశిష్టతలు తేటతెల్లముగా తెలుపబడెను. హనుమంతుని ప్రయాణము, ఆహార కామ కందూతులు, సింహికాచరిత, లంకాపుర వర్ణనము, నవరత్నలక్షణము, వానరస్వభావము, గృహనిర్మాణ పద్ధతి లంకావాసుల భోగభాగ్యములు, హనుమంతునిలో గాంధీతత్త్వము, కవితాచర్చ, స్మిత-హసితముల నిర్వచనము, సీత రావణుని నిందించుటలో గల స్త్రీ స్వభావ వివరణము హనుమమాటలు, కాకాసురగాధ, మిధిల - విదేహశబ్దముల వ్యుత్పత్తి, లంకాదహనము,

హనుమంతుడు రావణుడు-సమావేశమగుట, లంకదహనముచే హనుమంతుడు భౌతిక భోగభాగ్యములు క్షణికములని తెలుపుట మొ॥ ఎన్నో విషయములు సోదాహరణముగా వివరింపబడినవి.

**యుద్ధకాండము:** 'తేన గత్వాపురీంలంకాం' అను శ్లోకముతో నారంభమై 185 పేజీలలో చేయబడిన ప్రభావ విలసిత విమర్శనము. ఇందు గురు ప్రశంసాదులు, రామవిరహము, సంధ్యోపాసన, విభీషణ శరణాగతి తత్త్వము, మంత్రవిధి, తామస అహంకార మమకారాదుల వివరణ, లక్ష్మణ ధర్మవచననిర్ధారణము, విశిష్టాద్వైత సిద్ధాంతము ఐంద్రాస్త్ర స్వరూపము, భ్రాతృప్రేమ, విభీషణ విలాపము మృత్యుస్వరూపము, రాముని వనవాసమునకు కారణము భరతుని పాపకర్మమేయని

నిరూపించుట, రామాయణ ఫలశ్రుతి మున్నగు అపూర్వ విషయములు అందరికిని అందుబాటైన శైలిలో వివరింపబడినవి.

**ఉత్తరకాండము:** 150 పేజీలలో పరామర్శిపబడిన లోకోత్తర విషయ విలసితము '**బహువర్ష సహస్రాణి తపశ్చర్యా మయా కృతా**' అను శ్లోక సమీక్షతో ఇది ఆరంభమైనది. ఇందుగల ఉత్తర శ్రేష్ఠ విషయములన్నియు సున్నితమైన హేతువులతో చర్చించబడినవి. ముఖ్యముగా 'యుగధర్మములు' అను శీర్షికలో కృత, త్రేత, ద్వాపర, కలియుగ ధర్మములను గూర్చి వ్రాసిన విషయములు ప్రతి మానవుడు పఠించి, తరించి తన దైనిక జీవితమును సంస్కరించు కొనదగినవి. ఇంత సరళభాషలో ఇంత సప్రమాణముగా వ్రాయబడిన రామాయణ ప్రశంస ఏ భాషలోను వెలువడలేదు. ఆంధ్రులు గర్వింపదగిన ఉత్తమోత్తమ గ్రంథములలో మొట్టమొదటిది రామాయణ సుధాలహరి.

ఎట్టి సమున్నతిని దేశము వహింపవలెనన్నను తదధిపతులపై నాయా బాధ్యతలు ఎక్కువగా కేంద్రీకరింపబడి యుండకతప్పదు. నేడు ప్రాచీన ధర్మములకు నిలువ నీడలేదు. ప్రాచీన ధర్మస్థితులనగా వర్ణాశ్రమాది వ్యవస్థలు యథాపూర్వముగా నుండవలెననుట కాదు. కాలముతో జనుల ఆచార వ్యవహారములందు పెక్కుమార్పులు రాకతప్పదు. ఎన్ని మార్పులు వచ్చినను భారతదేశమునకు ఆత్మగా వెలుగొందుచున్న - సత్యనిరతి, పరోపకార దీక్ష,

భగవత్సేవ, ఉత్తమశీలము మొదలగు సమున్నత గుణముల రక్షణము మాత్రము జాగరూకతతో రక్షింపబడుచుండిన, ప్రపంచమున భారతదేశము సర్వోత్కృష్టస్థానము నెల్ల కాలమును వహించుచుండుననుట నిర్వివాదాంశము కాగలదు. ఏతత్శీల సంపదను రక్షించుకొనుటకు ముందు మన ప్రాచీనగ్రంథ విజ్ఞానమును బుద్ధిగతము చేసికొనవలసియున్నది. అట్టి విజ్ఞానము నార్జించుటకు ముఖ్యముగా దేశభాషయగు సంస్కృతభాషా పఠన మత్యావశ్యకము.

చంద్రమౌళిగారి **రామాయణసుధాలహరి** శైలి మృధుమధురమై యొప్పుచున్నది. చంద్రమౌళిగారు కవి యెట్టివాడు కావలెనని యూహించి చూచిన ఎంతటి పవిత్రమూర్తి కవిగా వారి హృదయమున గూడు కట్టుకొని నివసించియుండెనో తెలిసికొనుటకు వారి మాటలనిట చూడుడు. దీనిచే వారి ఆలంకారిక విజ్ఞానమును, ఉదాత్త హృదయముకూడా ప్రస్ఫుటము కాగలవు-

"కవిత్వము ఆర్ద్ర అంతరంగమునుండి వెలువడును. అదియును దీర్ఘసమాస బంధురమగు పెద్దపెద్ద ఛందస్సులలో కంటే చిన్న చిన్న ఛందస్సులలో వెలువడుట సహజము కవికి ఆరాధ్యదేవతలు ప్రేమ, సత్యము. దివ్యములగు నీసత్యప్రేమలు మానవ ప్రయత్నమునకు దుర్లభములు కాని యవియే దైవానుగ్రహమున జన్మసిద్ధములుగా వచ్చును. ఆదైవము తపఃప్రతష్ఠచే లబ్ధమగును. తపఃకార్యమే ఋషి కర్మము, ఋషిధర్మమును. కావుననే కావ్యరచనకు సమర్థులు ఋషులనియు నానృషిఃకురుతే కావ్యమ్ (ఋషికానివాడు కవి కాలేదు) అనియు వెలుగెత్తి చాటనయ్యెను". కవి విషయమై యిట్టి యుదాత్త భావములు గల శ్రీ చంద్రమౌళిగారికి వాల్మీకి హృదయము కరతలా మలకమగుటలో నాశ్చర్యములేదు. ఇంకను మధుర కావ్య స్రష్టలగు ప్రాచీన ఋషి పుంగవులను గూర్చి యిట్లు వ్రాసియున్నారు - "జీవాత్మ ప్రకృతియను వృక్షముపై విశ్రమించు పక్షివంటిది. ప్రకృతితో సంబంధములేని జీవితము అనూహ్యాము. ఆత్మతో నెనగిపెనగని ప్రకృతి, చైతన్య దూరము. అట్లే పరమాత్మానుసంధానమునకు దూరమైన ప్రకృతి,

జీవులు, పరిపక్వస్థితి నందజాలవు. కావుననే భారతీయ కవి పుంగవులు, కావ్యములందును, నాటకములందును, ఇతర వాఙ్మయము నందును ప్రకృతిని జీవితముతో – ఆత్మతో కూడ దైవాయత్తమొనర్చిరి."

శ్రీ చంద్రమౌళిగారు తమ రామాయణసుధాలహరిలో చూపిన విశేషములను కొన్నిటిని పరిశీలించినచో వారి సునిశిత బుద్ధి, ఊహాప్రౌఢతయు గానవచ్చును. ఉదాహరణకు


1. రామ పట్టాభిషేకమునకు అందరకు ఆహ్వానములు పంపి, దశరథుడు జనకమహారాజును, కేకయ రాజును పిలువనంపలేదు. ఏల పిలువనంపలేదు అను ప్రశ్నకు వాల్మీకి జవాబు చెప్పనేలేదు. వియ్యంకుని, మామగారిని పిలువక పోవుటకు ప్రబల కారణముండవలదా! ఆకారణమును వాల్మీకి చెప్పకుండ నుండుటలో సబబేమున్నది? దీనికి శ్రీ చంద్రమౌళిగారు సమాధానమును ఎంత యుక్తియుక్తముగా చెప్పిరో చూడుడు – "దశరథునకొక భయమున్నది. కైకేయిసుతునకు రాజ్యమిత్తునని తాను మునుపు చేసిన వాగ్దానము నెఱవేర్పుమని కేకయరాజు అడుగునేమో! అది తెలిసి ధర్మదూరముగా వచ్చిన రాజ్యము నాయల్లునకేల యని జనకుడు ఆటంకపరచునేమో. ఈ భయముతో దశరథుడు వారిరువురను కూడ పిలువలేదు".

2. సుమంత్రుడు రాము నరణ్యమున దిగవిడుచుటకై రథమును వేగముగా తోలుకొని పోవుచున్నాడు. దశరథుడు సుమంత్రా! రథమాపుమని శోకించుచు వెంటబడినాడు. రథము మీద నుండి రాముడు 'పోనీ పోనీ' అనుచు రథవేగమును ఇనుమడింపచేయుమని సుమంత్రుని త్వరపెట్టినాడు. సుమంత్రునకు పని క్లిష్టమైనది. రాముని మాటయా? దశరథుని మాటయా? ఏది పాటించుట? రథమునేల ఆపలేదని తరువాత దశరథుడడిగిన ఏమి చెప్పుకొనవలెను? సుమంత్రుడు కింకర్తవ్యతా మూఢుడైనాడు. అప్పుడు రాముడు సుమంత్రుని అభిప్రాయమూహించి 'సుమంత్రా! నేనీ దు:ఖితజనులను చూడలేను. రథమును వారి దృక్పథమునుండి వేగముగా దాటింపుము. తరువాత ఏల పోనిచ్చితివని నా తండ్రి అడిగిన 'నీమాట

నాకు వినబడలేదని చెప్పుము' అన్నాడు. నేను వినలేదు అనమనుట వలన అసత్యదోషమురాదా! రామునకు అట్టిది తగునా? అనునది ప్రశ్న. దీనికి చంద్రమౌళిగారి సమాధానమిది - ఇది అసత్య ప్రేరణము కాకపోదు అయితే ద్దానిని ఏ సమయమున ఆడెను? ఎందులకాడెను? ఈ అసత్యమున రాముడు సాధించుకున్న స్వార్థమున్నదా? ఇంతదూరము పరామర్శించి పితృవాక్యము పాలించుటకు అనగా ధర్మనిర్వహణకై ఆడిన అసత్యము సత్యము - అసత్యము కాదు. సూక్ష్మధర్మములిట్లు చెప్పుచున్నవి. **భూతహితంబుగా పలుకు బొంకను సత్యఫలంబునిచ్చు** అని ధర్మవ్యాధుడు ఉపదేశించెను. ఈ విధముగా శ్రీ చంద్రమౌళిగారు రాముని అసత్య దోషమునుండి తప్పించినారు. ఎంత లోతునకు పోయినది యీ విమర్శ!

3. సీతారామ లక్ష్మణులను గంగానదిని దాటించుటకు గుహుడు నావను సిద్ధము చేసెను. నావనెక్కుటలో రాముడొక క్రమమును నిర్దేశించెను. లక్ష్మణుడు ముందు, తర్వాత సీత, ఆపిమ్మట రాముడు ఈ క్రమము తిరిగి అరణ్యములో నడుచునప్పుడు తప్పినది. ముందు రాముడు తర్వాత సీత, ఆపైన లక్ష్మణుడు ఈ క్రమ భేదమునకు హేతువేమి? అసలీక్రమమెందుకు అని ప్రశ్న. దీనికి శ్రీ చంద్రమౌళిగారి జవాబు - నీటిలో అందొకరికేదైన అపాయము కలుగుచో ఆయాపన్నుని చూచుచున్నవారు అనగా వారి వెనుకనున్నవారు వారిని రక్షించుటకు ఎక్కువ వీలుగా నుండును. ముందున్నవారు వెనుకకు తిరిగిన గాని వెనుకవారిని ఆపదనుండి కాపాడలేరు. సీతకు నావపై దురదృష్టవశమున ఏదైన ఆపద కలిగినచో చెరొక ప్రక్కనున్న అన్నదమ్ములిద్దరు రక్షింతురు. లక్ష్మణుడు చిన్నవాడగుటచే వానిని రక్షించుభారము తనపై నుండుటచేత తాను చివరనుండెను. ఇక అరణ్య ప్రయాణమున సామాన్యముగా ఆపదలు ముందున్న వానికి కలుగుట సహజము. ఆపైని దారిలోని కంటకాదులు ముందున్న వానికి ఎదురగును. ముందు తాను (రాముడు)న్న మార్గము సరిచేసి తర్వాతి వారికి చక్కనిబాట ఏర్పరుచును. తరువాత సీత, ఆపైన లక్ష్మణుడు. ఆలుమగలకు మధ్య మరొకరుండుట తప్పుకదా! అందుచే లక్ష్మణుడు చివర నడిచెను. ఎంత చక్కగ నున్నదీవివరణము! ఇట్టి సందేహములు, సమాధానములు పెక్కులున్నవి.

అజ్ఞానాన్ని దూరంచేసి మానవుడి యథార్థస్వరూపమేమిటో తెలుకోమని చెప్పారని వాల్మీకిని స్తుతిచేశారు శ్రీ చంద్రమౌళి. రామాయణం వీటి గురించి చెబుతుంది – నమ్రత, త్యాగం, దృఢసంకల్పం, సహిష్ణుత, ధైర్యం, కర్తవ్యపాలన, వైరాగ్యం. శ్రీ చంద్రమౌళిగారు అచంచల సంకల్పుడై మామూలు మనుషులకు సహాయపడటంలో సఫలుడై శాంతి పొందారు. ఆయన నిష్కామ కర్మయోగి. జీవితం అన్నది ఒక ప్రయాణం. చేపట్టినది ఏపనైనా దాంట్లో పరిపూర్ణమైన, నిర్మలమైన భావంతో సాధించాలి అన్న తపనతో చేయాల్సిన ప్రయాణం. భయమూ, వ్యాకులతతో కూడిన స్థితినుండి శాంతియుతమైన పరమపదం చేర్చేప్రయాణం. మనదేశంలో ఇది ఎన్నోసార్లు ఎంతో మందిద్వారా ఋజువయింది. శ్రీ చంద్రమౌళి గారు మరొక్కసారి చేసి చూపెట్టారు.




మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

# మోపర్రు గ్రామ ప్రముఖులు



శ్రీ సుందరదాసు యం.యస్.రామారావు



శ్రీ వడ్లమూడి వెంకటరత్నం



శ్రీ కొడాలి కమలాంబ



శ్రీ గుత్తికొండ రామబ్రహ్మం



శ్రీ కోగంటి బసవపున్నయ్య



శ్రీ కొడాలి గోపాలకృష్ణయ్య



శ్రీ వడ్లమూడి నారాయణ



శ్రీ మన్నవ జోసఫ్



శ్రీ యడ్లపల్లి సీతారామయ్య



శ్రీ షేక్ బికారి



శ్రీమతి బోళ్ళ సీతారావమ్మ



శ్రీమతి కొడాలి నాగమ్మ
హైస్కూలు వ్యవస్థాపకురాలు, మోపర్రు



శ్రీ వేదాంతం జగన్నాధాచార్య

# ఆర్థికముగా సహకరించిన ప్రముఖులు


శ్రీ గుళ్ళపల్లి రామారావు


శ్రీ కొడాలి గోపాలకృష్ణ


డా॥ వై.లక్ష్మణస్వామి


శ్రీ కె.గురు నాగశివరావు


డా॥ వై.రామకృష్ణ


శ్రీ పాటిబండ్ల రామకృష్ణ


శ్రీ కొర్రపాటి రామారావు


శ్రీ కోగంటి సుధీర్‌బాబు



శ్రీ డి.సాంబశివరావు


శ్రీమతి డి.రాజ్యలక్ష్మి


శ్రీ కోగంటి రంగారావు


శ్రీ అంబా చలపతిరావు


శ్రీ కొడాలి మోహనరావు


శ్రీ కొడాలి కిషోర్


శ్రీ కె.బాబూరావు


డా॥ రమణకుమార్


శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య


శ్రీ కొత్తపల్లి మల్లిఖార్జునరావు

# మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి కీర్తిచంద్రిక

## ఆర్థిక సహాయము చేసిన దాతలు


శ్రీ పచ్చిపులుసు రాఘవరావు


శ్రీ కన్నెగంటి నరసింహారావు


శ్రీ యం. వీరయ్య


శ్రీ డా॥ జి.వి.రాయుడు



శ్రీ మలిశెట్టి లక్ష్మీనారాయణ


శ్రీ కె.యస్.యన్.నారాయణరాజు


శ్రీ నిమ్మగడ్డ హరిశ్చంద్రయ్య


శ్రీ పి.రామారావు


శ్రీ పి.సత్యనారాయణ


శ్రీ ఘంటా సుబ్బారావు


శ్రీ గార్లపాటి చలపతిరావు


శ్రీ సి.హెచ్.చంద్రమౌళి దుర్గాప్రసాద్



శ్రీ జె.శేషయ్య



శ్రీ యం.నాగేశ్వరరావు



శ్రీ కంచెర్ల ధనుంజయరావు



శ్రీ జి.వెంకటేశ్వరరావు



శ్రీమతి అన్నె శాంతాకుమారి



డా॥ పి.వెంకటేశ్వర్లు



శ్రీ సి. హెచ్.పుల్లారావు



శ్రీ యన్.యస్.కిరణ్



శ్రీ గింజుపల్లి శివరామకృష్ణయ్య



శ్రీ అమ్మినేని సిద్ధయ్యనాయుడు



శ్రీ ఆలూరి వెంకట్రావు



శ్రీ తుళ్ళూరు రంగారావు



శ్రీ కె.సుధాకర్‌బాబు

# మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి కీర్తిచంద్రిక
# ఆర్థిక సహాయము చేసిన ప్రముఖ దాతలు

1. శ్రీ పల్లెంపాటి వెంకటేశ్వర్లు గారు
2. శ్రీ కొడాలి వెంకట ప్రసాద్ గారు
3. శ్రీమతి కొడాలి భవాని గారు
4. శ్రీమతి కొడాలి పద్మజ గారు
5. శ్రీ గుత్తికొండ రవీంద్రనాథ్ గారు
6. డా॥ వి.బాబూరాజేంద్రప్రసాద్ గారు
7. డా॥ కోగంటి బసవపున్నయ్య గారు
8. శ్రీ కొడాలి గోపాలకృష్ణ గారు
9. శ్రీ కొడాలి గోపాలకృష్ణ గారు (లేటు)
10. శ్రీ కొడాలి గురునాగశివరావు గారు
11. శ్రీ డా॥ కొడాలి ధర్మానందరావు గారు
12. డా॥ జి.రామకృష్ణ గారు
13. డా॥ రమణకుమార్ గారు
14. డా॥ కొడాలి రంగారావు గారు
15. శ్రీ గోగినేని సత్యనారాయణ గారు
16. శ్రీ గోగినేని శంకరరావు గారు
17. డా॥ సుధాకర్‌బాబు కొడాలి
18. శ్రీ కొడాలి పున్నారావు గారు
19. శ్రీ కొడాలి పూర్ణచంద్రరావు గారు
20. శ్రీ పెసర్లంక వీరబ్రహ్మం గారు
21. శ్రీ కొడాలి జగ్గయ్య గారు
22. శ్రీ కొడాలి రాజగోపాలరావు (లేటు)

23. శ్రీ కె.బాబూరావు గారు
24. హాజీ షేక్ లాల్‌వజీర్ గారు
22. శ్రీ కొడాలి రాజగోపాలరావు (లేటు)
23. శ్రీ కె.బాబూరావు గారు
24. హాజీ షేక్ లాల్‌వజీర్ గారు
25. డా॥ బి.సీతారావమ్మ గారు
26. శ్రీ అంచ చలపతిరావు గారు
27. శ్రీ కొల్లిపాటి రామారావు గారు
28. శ్రీ కొడాలి కిషోర్ గారు
29. శ్రీ కోగంటి బసవపున్నయ్య గారు
30. శ్రీ కోగంటి రంగారావు గారు
31. శ్రీ కోగంటి సుధీర్ గారు
32. శ్రీ దావులూరి సాంబశివరావు గారు
33. శ్రీమతి డి.రాజ్యలక్ష్మి గారు
34. శ్రీ కొత్తపల్లి మల్లిఖార్జునరావు గారు
35. శ్రీ గుళ్ళపల్లి సుబ్బారావు గారు
36. శ్రీ కొడాలి గోపాలకృష్ణ గారు


# మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి కీర్తిచంద్రిక
## ఆర్థిక సహాయము చేసిన దాతలు

1. శ్రీ అంబటిపూడి రామశాస్త్రి గారు
2. శ్రీ కొల్లూరి నాగేంద్రము గారు
3. శ్రీ యం. నాగేశ్వరరావు గారు
4. శ్రీ మల్లిశెట్టి లక్ష్మీనారాయణ గారు
5. శ్రీ చేరెడ్డి పుల్లారావు గారు
6. శ్రీ పి.సత్యనారాయణ గారు
7. శ్రీ మందలపు వీరయ్యగారు
8. శ్రీ జంపని శేషయ్య గారు
9. శ్రీ జి.శ్రీహరి రావు గారు
10. శ్రీ వుయ్యూరు నాగేశ్వరరావు గారు
11. శ్రీ పచ్చిపులుసు రాఘవరావు గారు
12. శ్రీ గుడిపూడి రాయుడు గారు
13. శ్రీ కన్నెగంటి నరసింహారావు గారు
14. శ్రీ కె.యస్.యస్.నారాయణరాజు గారు
15. శ్రీ నిమ్మగడ్డ హరిశ్చంద్రయ్య గారు
16. డా॥ పంబ వెంకటేశ్వర్లు గారు
17. శ్రీ గార్లపాట్టి చలపతిరావు గారు
18. శ్రీ పుసులూరి రామారావు గారు
19. శ్రీ కె.దేవదానం గారు
20. శ్రీ కంచర్ల ధనుంజయరావు గారు
21. శ్రీ యన్.యస్.కిరణ్ గారు
22. శ్రీమతి అన్నె శాంతకుమారి గారు
23. శ్రీ చింతలపాటి దుర్గాప్రసాద్ గారు
24. శ్రీ మాదల రామారావు గారు
25. డా॥ జె.బి.రాజేంద్రప్రసాద్ గారు
26. శ్రీ గింజుపల్లి శివరామకృష్ణయ్య గారు
27. శ్రీ అమ్మినేని సిద్ధయ్యనాయుడు గారు
28. శ్రీ కె.సుధాకర్ బాబు గారు
29. శ్రీ ఆలూరి వెంకట్రావు గారు
30. శ్రీ తాళ్ళూరు రంగారావు గారు

శ్రీ భగవానువాచ

కర్మణ్యే వాధికారస్తే, మాఫలేషు కదాచన।


మాకర్మఫలహేతుర్భూర్ మాతేసంగో స్త్వకర్మణి॥




యత్రయోగేశ్వరః కృష్ణోయత్రపార్థో ధనుర్ధరః ।

తత్రశ్రీర్విజయోభూతిర్ ధ్రువానీతిర్మతిర్మమ ॥

## శ్రీ హనుమాన్ చాలీసా గాన గాంధర్వ



సుందరదాసు శ్రీ యం.యస్.రామారావు దంపతులు, మోపర్రు



మాన్యశ్రీ కల్లూరి చంద్రమౌళి గారి ప్రాణస్నేహితులు కొడాలి అప్పయ్య గారు, మోపర్రు



డా॥ కొడాలి వీరయ్య
మాజీ ఎమ్.ఎల్.ఎ., వేమూరు
మోపర్రు



శ్రీ పల్లెంపాటి వెంకటేశ్వర్లు
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
కాకతీయ సిమెంట్ షుగర్ & ఇండస్ట్రీస్ లి.



శ్రీమతి కల్లూరి శిరోమణి, శ్రీ వెంకట్రామయ్య గారు (దేవుడు)
మోపర్రు గ్రామ మునసబు

## Check List

| Book Number | PSMOIA226 | Date | 25/05/22 |
|---|---|---|---|
| Front Cover | yes | Back Cover | yes |
| Blank Pages | NO | | |
| Missing Pages | NO | | |
| Prepared By | ch. Ramya | Cutting By | ch. Ramya |
| Scanned By | manisha | Pages | 690 |